www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
13.09.2024
సంపుటి:2 సంచిక:320

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## ఎస్సీ వర్గీకరణపై ఆరుగురు సభ్యులతో కమిటీ

- చైర్మన్‌గా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- కో-చైర్మన్‌గా దామోదర రాజనర్సింహ,

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
ఎస్సీ వర్గీకరణపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ కోఛైర్మన్‌గా మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవిని ప్రభుత్వం నియమించింది. ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఈ అంశంతో ముడిపడి



ఉన్న అన్ని అంశాలపై కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది

# రౌడీ (గాంధీ) యిజం

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ దాడి
- తెలంగాణలో మొదటి ఘటన
- శాంతి భద్రతల రక్షణలో పోలీసుల విఫలం
- దాడికి ప్రతి కారం తప్పదు ..కౌశిక్ రెడ్డి
- సైబరాబాద్ లో ఉద్రిక్తత
- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అరెస్టు
- సీఎం రేవంత్ ప్రోద్బలంతోనే కౌశిక్ రెడ్డిపై దాడి
- మాజీ మంత్రి హరీశ్ రావు



కూకట్ పల్లి, విశాలభారతి :
ప్రత్యేక తెలంగాణలో మునుపెన్నడూ లేనటువంటి ఘటన గురువారం హైదరాబాదులో చోటుచేసుకుంది. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దాడికి పాల్పడ్డారు. దీంతో గురువారం సైబరాబాద్ లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడికి స్పందించిన పాడి కౌశిక్ రెడ్డి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ప్రజా పద్ధతుల కమిటీ చైర్మన్ నియామకం తర్వాత ఏర్పడిన ఈ పరిస్థితుల వల్ల తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఆరెకపూడి గాంధీ చర్య రాజకీయ వ్యూహంలో భాగమని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఈ దాడిని నిలువరించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని, అధికార పార్టీకి పక్షపాతిగా ఉండడం వల్లనే ఇలాంటి పరిస్థితి దాపురించిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ నియామకం మొదటి నుండి వివాదంగా మారింది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇటీవల బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అతనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపద్దుల కమిటీ చైర్మేన్ గా నియమించింది. అధికార పార్టీ సభ్యునికి ఈ పదవి ఎలా ఇస్తారని బిఆర్ఎస్ ప్రశ్నిస్తే, అతను టిఆర్ఎస్ సభ్యుడు అంటూ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. తదనంతరం ఇరు పార్టీల మధ్య ఈ వివాదం రగులుతూనే ఉంది. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ మారిన వారికి చీర, గాజులు పంపిస్తానని వాటిని ధరించుకొని తిరగాలి అనడంతో వివాదం మరింత ముదిరింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే గాంధీ తాను దేవుడి కండువా కప్పుకున్నానని, అది కాంగ్రెస్ కండువా కాదని వివరణ ఇచ్చారు. అలాంటప్పుడు బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని, గాంధీ ఇంటికి స్వయంగా వెళ్లి పార్టీ కండువా కప్పుతానని, లేకుంటే ఆయన ఇంటిపై పార్టీ జెండా ఎగరవేస్తానని కౌశిక్ రెడ్డి ప్రకటించడంతో వివాదం కాస్త చిలికిచిలికి గాలివానగా మారింది. దమ్ముంటే తన ఇంటికి రావాలని గాంధీ కూడా ఘాటుగానే స్పందించారు. గురువారం ఉదయం ఇరువురు ఎమ్మెల్యేల ఇండ్ల వద్దకు కార్యకర్తలు తరలిరావడం, ఉదయం 11 గంటల వరకు కౌశిక్ రెడ్డి గాంధీ

..మిగతా 2 లో

## మా ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్నారు

- అందుకే ఫిరాయింపులు మొదలయ్యాయి
- చట్టం కఠినంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు
- అక్బరుద్దీన్ కు పీఏసీ చైర్మన్ ఏ లెక్కన ఇచ్చారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య అప్పట్లోనే అసెంబ్లీలో ప్రకటించాం
- ఆ పార్టీకి ఇప్పుడే అభ్యంతరాలు గుర్తొచ్చాయా?
- బీఆర్ఎస్, బీజేపీ మైండ్ గేమ్ ఆడుతున్నాయి
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణమాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. పార్టీ మారిన ప్రజాప్రతినిధుల అంశం ఇప్పుడు రాష్ట్రంలో అగ్గి రాజేస్తోంది. కాగా.. ఈ అంశంపై నాలుగు నెలల్లో శాసనసభ స్పీకర్ చర్యలు తీసుకుని.. నివేదిక ఇవ్వాలని హైకోర్టు కూడా తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా.. ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఫిరాయింపుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిరాయింపు చట్టం కఠినంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిరాయింపు చట్టం కఠినంగా ఉంటే.. తమ ప్రభుత్వానికి ఢోకా లేదన్నారు. తమ సంఖ్యా బలం 65గా ఉందని చెప్పుకొచ్చారు. ఎవరూ పార్టీ మారకపోవటం తమకే మేలని చెప్పు



కొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ ప్రభుత్వాన్ని మూడు నెలల్లో కూల్చేస్తామంటూ సవాళ్లు చేశారని.. అందుకే ఫిరాయింపులు మొదలయ్యాయని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

..మిగతా 2 లో

# వామపక్ష యోధుడి అస్తమయం

## సీతారాం ఏచూరి కన్నుమూత



- ఆగస్ట్ 19న ఎయిమ్స్ లో చేరిక , ఉపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ తో అనారోగ్యం
- చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు
- ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్ గా పేరు
- సీపీఎంలో అంచెలంచెలుగా ఎదిగిన ఏచూరి
- డెడ్ బాడీని ఢిల్లీలోని ఎయిమ్స్‌కు అప్పగింత.. ప్రముల నివాళులు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూశారు. ఆయన వయసు ప్రస్తుతం 72 ఏళ్లు. కొన్ని రోజులుగా ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఆగస్టు 19న ఆయన ఎయిమ్స్‌లో చేరగా.. గురువారం ఆయన కన్నుమూశారు. ఆయన ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లుగా తెలిసింది. సీతారాం ఏచూరీ దేశంలోని ప్రముఖ రాజకీయ నేతల్లో ఒకరిగా ఉన్నారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా ఏచూరి సీతారాంకు మంచి పేరుంది. సీతారాం ఏచూరి పూర్తి పేరు ఏచూరి సీతారామారావు. ఈయన స్వస్థలం కాకినాడ. 1952 ఆగస్టు 12న ఏచూరి జన్మిచారు. మద్రాసులో స్థిరపడ్డ తెలుగు కుటుంబంలో ఏచూరి జన్మించారు. తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజి, తల్లి ఏచూరి కల్పకం. ఏచూరి సీతారాం చదువు మొత్తం ఢిల్లీలోనే సాగగా.. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో స్కూల్

..మిగతా 2 లో

## ఏపీ సీఎం చంద్రబాబుతో ఉత్తమ్ దంపతుల భేటీ

- ప్రస్తుత రాజకీయ అంశాలపై చర్చ
- వరదలు, కేంద్రసాయంపై చర్చలు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
జలవనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలిశారు. పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య భగ్గుమన్న వివాదంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతీయ విభేదాలు కూడా తెరమీదికి వచ్చిన నేపథ్యంలో.. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కలవటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. చంద్రబాబును ఉత్తమ్ కుమార్ రెడ్డి కలవడం వెనుక ఏమైనా రాజకీయ కారణాలున్నాయా.. లేదా ప్రభుత్వపరమైన అంశాలేమైనా చర్చకు వచ్చాయా.. అన్న పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అసలు విషయమేమిటంటే..గురువారంఏపీలోని విజయవాడకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన భార్య పద్మావతి రెడ్డితో కలిసి వెళ్లారు. అయితే.. తన చిన్ననాటి స్నేహితుడిని పరామర్శించేందుకు మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి తన సతీమణితో కలిసి విజయవాడ వెళ్లినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే.. తన వ్యక్తిగత పని ముగించుకున్న ఉత్తమ్ దంపతులు. అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని

..మిగతా 3 లో



## సైబరాబాద్ కమిషనర్ ఆఫీసు వద్ద టెన్షన్

- పోలీసులకు కౌశిక్ రెడ్డి వార్నింగ్

శేరిలింగంపల్లి,విశాలభారతి:
తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల ఎపిసోడ్ రాజకీయంగా ఘర్షణలకు దారి తీసింది.తీవ్ర ఉద్రిక్తతల మధ్య అరికెపూడి గాంధీని పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు.. తన ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ ఆఫీసు వద్ద కౌశిక్ రెడ్డి, పోలీసులకు మధ్య వాదన జరిగింది.సైబరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కొండాపూర్‌లోని పాడి కౌశిక్ రెడ్డి

..మిగతా 3 లో



## జాతీయ విపత్తుగా ప్రకటించండి

- రాష్ట్రంలో వర్షా లతో తీవ్ర నష్టం
- రూ.5,438 కోట్ల మేర నష్టం జరినట్లు అంచనా
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని విజ్ఞప్తి
- అమిత్ షా తో భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
రాష్ట్రంలో వర్షాలు తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టాయి. సుమారు రూ.5,438 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రాథమికంగా కేంద్రానికి

..మిగతా 2 లో

## సెక్యులర్ హైడ్రాను నడిపించాలి

- రెండు రోజులకోసారి హైడ్రా విధానం మారొద్దు
- హైడ్రా పాత బస్తీకి వెళ్లడానికి వెనకడుగు
- ఎంపీ ధర్మపురి అర్వింద్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:
లౌకిక పార్టీ అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ 'సెక్యులర్ హైడ్రాను' నడిపించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. కబ్జా నిర్మాణాలను ఎంపిక చేసి కూల్చడం మాత్రమేకాకుండా ప్రణాళికాబద్దంగా నేలమట్టం చేయాలని సూచించారు. రెండు రోజులకోసారి హైడ్రా విధానం మారకూడదని అర్వింద్ హితవు పలికారు. హైడ్రా పాత బస్తీకి వెళ్లడానికి వెనకడుగు వేస్తుందని ఆరోపించారు. అసెంబ్లీలోని బీజేపీ శాసనసభాపక్ష కార్యాలయంలో ఎల్పీసమావేశం ని

..మిగతా 2 లో



## రాజీనామాకు కూడా సిద్ధమే..

- చర్చలకు పిలిచినా ఎందుకు రావడం లేదు
- చర్చలు లైవ్ టెలికాస్ట్ చేయడం కుదరదు
- రికార్డు చేసుకోవడానికి అనుమతి ఇచ్చాం
- వైద్యులు విధులకు హాజరు కావాలి
- ఇప్పటికే వైద్యం అందక 27 మంది చనిపోయారు
- అయినా వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోను
- పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



విశాలభారతి,నేషనల్ బ్యూరో:
ప్రజల ప్రయోజనం కోసం అవసరమైతే తాను రాజీనామా చేయడానికి సిద్ధమని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వైద్యులతో సమావేశం నిర్వహించడానికి ఆమె గురువారం దాదాపు 2 గంటలపాటు ఎదురుచూడగా.. చర్చలకు ఎవరూ రాకపోవడంపై స్పందించారు. దీంతో బెంగాల్‌లోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగిస్తున్న జూనియర్ వైద్యులకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయమై ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతోంది. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. అయితే వారితో సమావేశం కోసం గురువారం దాదాపు రెండు గంటలపాటు ఎదురుచూశానని, వారి నుంచి స్పందన లేకుండా పోయిందని దీదీ తెలిపారు. ఇవాల్టితో సమస్యకు తెరపడుతుందని ఆశించిన రాష్ట్ర ప్రజలకు ఆమె క్షమాపణ చెప్పారు. "ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉంది. అందుకే వైద్యులు డిమాండ్ చేసినట్లు చర్చలను లైవ్ ఇవ్వలేం. అయితే.. సమావేశానికి సంబంధించి వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు చేశాం. సుప్రీంకోర్టు అనుమతితో ఫుటేజీని వైద్యులకు అందజేస్తాం. చర్చలు జరిపేందుకు ఇప్పటికే మూడు సార్లు ప్రయత్నించా. వైద్యులు విధులకు దూరంగా ఉండటంతో ఏడు లక్షల మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో వైద్యం అందక 27 మంది మృతి చెందారు. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోను. పెద్దవాళ్లం కాబట్టి వారిని క్షమిస్తాను. వైద్యులంతా విధులకు హాజరుకావాలి" అని మమతా బెనర్జీ కోరారు.

**నెలకుపైగా నిరసనలు..**
బెంగాల్ హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యార్థులు చేస్తున్న

..మిగతా 2 లో

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
శుక్రవారం, 13.09.2024
హైదరాబాద్


# మా ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్నారు

మొదటిపేజీ తరువాయి

ఫిరాయింపుల చట్టం కఠినంగా ఉంటే ఆ పరిస్థితి రాదని అభిప్రాయపడ్డారు రేవంత్ రెడ్డి.

కాగా.. పార్టీ ఫిరాయించిన నేతలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇంకా అధ్యయనం చేయలేదని.. దానిపై ఇప్పుడే స్పందించలేనని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎవరి కోసం ప్రత్యేక రాజ్యంగం ఉండదని.. ఫిరాయింపులపై ఏ ఆదేశాలు వచ్చినా అది కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వానికి మంచిదేనని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారన్నారు. పీఏసీ బాధ్యతలు ప్రతిపక్షానికే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీ చివరి రోజున బీఆర్ఎస్ సభ్యుల సంఖ్యను ప్రకటించారని.. మరి అప్పుడు బీఆర్ఎస్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు.ప్రస్తుతం తెలంగాణలో అగ్గి రాజేస్తోన్న.. పీఏసీ ఛైర్మన్ అంశంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో.. 2019 నుంచి అక్బరుద్దీన్ ఒవైసీనే పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారని.. కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు ఎలా ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో కాంగ్రెస్ కంటే అత్యధికంగా బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి ఆరుగురు ఉంటే తమ పార్టీ నుంచి నలుగురే ఉన్నారని చెప్పుకొచ్చారు. తమ వాటా నుంచి ఎంఐఎం, బీజేపీ, సీపీఐ పార్టీలకు అవకాశం కల్పించామన్నారు. 2018లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పటికీ.. పీఏసీ ఛైర్మన్



పదవిని ఎంఐఎం పార్టీకి ఇచ్చారని వివరించారు. 2014లో బిజినెస్ అడ్వైజరీ కమిటీలో టీడీపీ నుంచి తమ పేరు, ఎర్రబెల్లి దయాకర్ రావు పేరు ప్రతిపాదిస్తే తనను రిజెక్ట్ చేశారని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. మరోవైపు.. పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్యలో రాజుకున్న వివాదంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు టికెట్లు ఇవ్వద్దా.. అంటూ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి మాటలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలన్నారు. బ్రతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడటంపై కేసీఆర్ కుటుంబం క్షమాపణలు చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజీనామాకు కూడా సిద్ధమే..

మొదటిపేజీ తరువాయి

నిరసనలు నెల రోజులు దాటాయి. ఇందులో భాగంగానే వారితో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. బుధవారం చర్చలకు రావాలని ఆహ్వానించగా.. 30 మంది ప్రతినిధులకు అనుమతించాలని, ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలంటూ వారు కండీషన్లు పెట్టారు. వారి షరతులను తిరస్కరించిన అధికారులు గురువారం మరోసారి చర్చలకు ఆహ్వానించారు. ఈ క్రమంలోనే సెక్రటేరియెట్‌కు చేరుకున్నా వైద్యులు సమావేశానికి హాజరుకాలేదు.

# వామపక్ష యోధుడి అస్తమయం

మొదటిపేజీ తరువాయి

ఎడ్యుకేషన్ పూర్తి చేశారు. అప్పట్లో సీబీఎస్ఈ పరీక్షలో నేషనల్ లెవల్‌లో ఈయన మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కాలేజీలో బీఏ (ఆనర్స్) ఎకనామిక్స్, ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో డిగ్రీ పొందారు.

**జర్నలిస్టుతో రెండో వివాహం**

సీతారాం ఏచూరి తొలుత వీణా మజుందార్ ను పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత ప్రముఖ జర్నలిస్టు అయిన సీమా చిస్తీని రెండో వివాహం చేసుకోవాల్సి వచ్చింది. అప్పట్లో ఆమె బీబీసీ హిందీ ఢిల్లీ ప్రతినిధిగా పని చేశారు. ప్రస్తుతం సీమా చిస్తీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో రెసిడెంట్ ఎడిటర్ గా ఉన్నారు. అంతేకాక, సీతారాం ఏచూరి హిందూస్థాన్ టైమ్స్‌లో తరచూ కాలమ్స్ రాస్తుంటారు.

**అంచెలంచెలుగా ఎదిగిన ఏచూరి**

సీతారాం రాజకీయ ప్రస్థానం 1974లో ప్రారంభం అయింది. అప్పట్లో ఎస్ఎఫ్ఐ మెంబర్ గా చేరారు. ఆ తర్వాతి ఏడాదే సీపీఎం సభ్యుడిగా చేరారు. దేశంలో ఎమర్జెన్సీ కాలానికి ముందు ఆయన అండర్ గ్రౌండ్‌కు వెళ్లారు. ఎమర్జెన్సీ ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ స్టూడెంట్ లీడర్‌గా ఏచూరి మూడుసార్లు ఎలక్ట్ అయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రటరీగా, తర్వాత ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో సీతారాం ఏచూరికి చోటు లభించింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్య సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అలా 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉండగా.. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా బెంగల్ నుంచి కొనసాగారు. ఆయన తన జీవిత కాలం మొత్తం వామపక్ష భావజాలంతోనే జీవించారు.

**ఎయిమ్స్ ఆస్పత్రికి మృతదేహం**

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఢిల్లీలో కన్ను మూసిన సంగతి తెలిసిందే. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న ఆయన గత నెల 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటూ గురువారం చని



పోయారు. అయితే, అందరిలా సీతారాం ఏచూరి పార్థివ దేహాన్ని అంత్యక్రియలు చేయడం లేదని సీపీఎం ప్రకటించింది. ఆయన కోరిక మేరకు ఆయన దేహాన్ని ఢిల్లీ ఎయిమ్స్‌కు అప్పగించనున్నట్లుగా ప్రకటించింది.

**ఎయిమ్స్ ప్రకటన**

అంతేకాక, ఎయిమ్స్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. "సీతారాం ఏచూరి (72) నిమోనియాతో ఆగస్టు 19న ఎయిమ్స్‌లో అడ్మిట్ అయ్యారు. సెప్టెంబరు 12 సాయంత్రం 3.05 గంటలకు చనిపోయారు. డెడ్ బాడీని ఆయన ఫ్యామిలీ ఢిల్లీలోని ఎయిమ్స్‌కు అప్పగించింది. టీచింగ్ అండ్ రీసెర్చ్ కోసం ఈ డెడ్ బాడీ ఉపయోగపడుతుంది" అని ఎయిమ్స్ ఆస్పత్రి ప్రకటించింది.

**గళం వినిపించారు**
**- రాష్ట్రపతి ముర్ము**

సీతారాం ఏచూరి మృతిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. "ఆయన మృతిపై విచారం వ్యక్తం చేస్తున్నాను. మొదట విద్యార్థి నాయకుడిగా, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లో, పార్లమెంటేరియన్‌గా తన స్వరం వినిపించారు. నిబద్ధత ఉన్న సిద్ధాంతకర్త అయినప్పటికీ అన్ని వర్గాల్లో స్నేహితులను సంపాదించుకున్నారు. అతని కుటుంబ సభ్యులతో పాటుగా సహచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.

**ఆయన మరణ వార్త నన్ను బాధించింది**
**- ప్రధాని మోదీ**

సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి మృతిపై ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. "సీతారాం ఏచూరి మృతి నన్ను బాధించింది. వామపక్షాలలో ఆయనో గొప్ప వ్యక్తి. వామపక్షాలకు ఆయన ఓ మార్గదర్శి. సమర్థవంతమైన పార్లమెంటేరియన్‌గా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో నా ఆలోచనలన్నీ ఆయన కుటుంబసభ్యులపైనే ఉన్నాయి." అని అన్నారు.

**జాతీయ రాజకీయాలకు తీరని లోటు**
**- బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**

సీతారాం ఏచూరి కన్నుమూయడం బాధాకరమని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీముఖ్యమంత్రి మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. "ఆయన తుదిశ్వాస విడవడం జాతీయ రాజకీయాలకు తీరని లోటని నాకు తెలుసు. ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, సహచరులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని దీదీ పోస్ట్ పెట్టారు.

**దేశంలో మొత్తం కమ్యూనిస్ట్ వామపక్ష**
**- రాజా, సీపీఐ లీడర్**

ఉద్యమాలకుతీరని లోటు. ఏచూరితో నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. వివిధ సమస్యలపై మేము కలిసి పని చేశాము. అనంతరం ఏచూరి సీపీఎం జనరల్ సెక్రటరీ అయ్యారు.

**భారతదేశ ఆలోచనలకు రక్షకుడు**
**- రాహుల్ గాంధీ**

అయితే సీతారాం ఏచూరి మరణం పట్ల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. "సీతారాం ఏచూరి నాకు ఒక స్నేహితుడు. లోతైన అవగాహనతో భారతదేశ ఆలోచనలకు రక్షకుడు. ఆయనతో జరిపిన సుదీర్ఘ చర్చలను కోల్పోయాను. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పోస్ట్ చేశారు.

**కేసీఆర్ సంతాపం**

సీతారాం ఏచూరి మృతి పట్ల కేసీఆర్ సంతాపం తెలిపారు. సామ్యవాద భావాలు కలిగిన నాయకుడు సీతారాం ఏచూరి అని ఆయన మరణం భారత కార్మిక లోకానికి తీరనిలోటని అన్నారు. ఆయన విద్యార్థి నాయకుడిగా, సీపీఎం కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగారని గుర్తుకు చేసుకున్నారు. ఏచూరి సీతారాం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. సీతారాం ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబ్ధాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఏచూరి దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారన్నారు. సీతారాం ఏచూరి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.

# రౌడీ (గాంధీ) యిజం

మొదటిపేజీ తరువాయి

ఇంటికి వస్తారని ప్రచారం జరిగింది. దీంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉదయం నుండి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

దీంతో సైబరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. కొండాపూర్ లోని పాడి కౌశిక్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు. తద్వారా అతన్ని బయటకు రాకుండా నిలువరించారు. మరో పక్కన సహనం కోల్పోయిన ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కూకట్ పల్లిలోని తన నివాసం నుండి కొండాపూర్ బయలుదేరారు. కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకుని సెక్యూరిటీ గేట్ ధ్వంసం చేసిన గాంధీ అతని అనుచరులు ఇంట్లోకి చేరబడే యత్నం చేశారు. కౌశిక్ రెడ్డి గృహనిర్బంధం, ఎమ్మెల్యే గాంధీ రాక నేపథ్యంలో అప్పటికే అక్కడ మొహరించి ఉన్న పోలీసులు గాంధీతో పాటు ఆయన అనుచరులను నిలువరించడంలో విఫలమయ్యారు. దీంతో రాళ్లు, గుడ్లు, టమాటాలతో గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఇంటి అద్దాలు కుండీలు ధ్వంసం అయ్యాయి. పరిస్థితి మరింత ఉద్రుతంగా మారడంతో మాదాపూర్ డిసిపి వినీత్ అక్కడికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. కౌశిక్ రెడ్డి బయటకు రావాలంటూ అక్కడే బైఠాయించిన గాంధీ అతని అనుచరులను శాంతింప చేసేందుకు ఎక్కించారు. ఎంతకు పరిస్థితులో మార్పు రాకపోవడంతో గాంధీతో పాటు అతని అనుచరులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

**తెలంగాణలో మొదటి ఘటన**

రాజకీయాల్లో సవాళ్లు ప్రతి సవాళ్లు మామూలే. రాజకీయ ప్రతీకార చర్యలు కూడా సహజమే. సందర్భానుసారంగా ఇరు పార్టీల కార్యకర్తలు ఘర్షణలకు దిగుతారు. తమ నాయకుల ఆదేశాల ప్రకారం దాడులు చేసుకున్నా దానిని కార్యకర్తల ఘర్షణ గానే పరిగణిస్తారు. ఘర్షణల అనంతరం ఆయా పార్టీ నాయకులు తమ కార్యకర్తలను కాపాడుకునేందుకు రంగంలోకి దిగుతారు. ఇందులో ఎప్పుడైనా అధికార పార్టీ నాయకులదే పైచేయి అవుతుంది. ఇదంతా చూస్తాం. కానీ ఒక ఎమ్మెల్యే అనుచరులతో కలిసి నేరుగా మరొక ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఘటనగా చెప్పుకోవచ్చు. అయితే ఈ దాడి అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య జరిగిందని పైకి కనిపిస్తున్నా సాంకేతికంగా అధికార పార్టీ దానిని అంగీకరించడం లేదు. ఈ దాడికి తమ పార్టీకి సంబంధం లేదని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇప్పటికే ప్రకటించారు. గాంధీ కూడా పాడి కౌశిక్ రెడ్డి విషయంలో మాట్లాడేటప్పుడు మా బిఆర్ఎస్ లో చేరారని, తాను కప్పుకున్నది కాంగ్రెస్ కండువా కాదని, దేవుని కండువా అని ప్రకటించారు. ప్రభుత్వం కూడా అతను బిఆర్ఎస్ సభ్యుడే అంటుంది. మరో పక్కన అసెంబ్లీ కార్యదర్శి కూడా గాంధీని కాంగ్రెస్ సభ్యుడిగా ఇంకా గుర్తించలేదు.

**పోలీసుల వైఫల్యం**

గురువారం జరిగిన ఈ దాడి విషయంలో పూర్తిగా పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, ఆరెకపూడి గాంధీల మధ్యన గత మూడు రోజులుగా మాటలు యుద్ధం జరుగుతుంది. అది బుధవారం సాయంత్రానికి తారాస్థాయికి చేరింది. గురువారం ఉదయం




నుండి ఉద్రిక్త వాతావరణ నెలకొంది. పోలీసులకు దీనిపై పూర్తి అంచనా కూడా ఉంది. కానీ పక్షపాత వైఖరితో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఘటన పూర్వపరాలు స్పష్టం చేస్తున్నాయి. పాడి కౌశిక్ రెడ్డిని, బిఆర్ఎస్ కార్యకర్తలను ఎక్కడికక్కడ కట్టడి చేసిన పోలీసులు గాంధీని ఆయన అనుచరులను కట్టడి చేయలేకపోయారు. కూకట్ పల్లి నుండి కొండాపూర్ వరకు ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కాన్వాయిగా బయలుదేరి వెళ్లారు. కానీ వారిని పోలీసులు ఎక్కడ అడ్డగించలేదు. నిలువరించే ప్రయత్నం కూడా చేయలేదు. పోలీసులు ఇది చేసుంటే ఈ ఘటన జరిగేది కాదని పలువురు రాజకీయ పరిశీలకులు, ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ వ్యూహంలో భాగమేనా ....?**

కాగా ఈ ఘటన మొత్తం రాజకీయ వ్యూహంలో భాగంగానే జరిగిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపద్దుల కమిటీ విధుల నేపథ్యంలో ప్రభుత్వ ఖర్చులను లెక్కించాలి. ఇందుకు గాను అధికార పార్టీ ఎమ్మెల్యేలు అయితే అది సజావుగా సాగేందుకు అవకాశం ఉండదని, ప్రతిపక్ష నేతలు ప్రతిపాదించిన వారికి ఇచ్చే ఆనవాయితీ ఉంది. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. తమ పార్టీ కండువా కప్పుకున్న గాంధీకి కట్టబెట్టారు. వెంటనే బిఆర్ఎస్ నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇందుకు ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీధర్ బాబు అతను బిఆర్ఎస్ సభ్యుడని ప్రకటించారు. కానీ ఆరెకపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరారు అనేది కూడా సుస్పష్టం. ఈ తరుణంలో వెల్లువెత్తిన వివాదం నుండి బయట పడేందుకు ఎమ్మెల్యే గాంధీ విహరచన చేసినట్టు పలువురు వాదిస్తున్నారు. అటు వైపు నుండి ఘాటుగా స్పందిస్తున్న కౌశిక్ రెడ్డిని ఇందుకు కేంద్రంగా ఎన్నుకున్నారని చెప్తున్నారు. ఈ ఘటన ద్వారా బిఆర్ఎస్ తనపై సస్పెన్షన్ వేటు వేస్తుందని గాంధీ భావించినట్లు తెలుస్తోంది. దీంతో అతను స్వతంత్ర ఎమ్మెల్యే గా ఉంటూ ప్రజాపద్దుల కమిటీ చైర్మెన్ గా కొనసాగేందుకు మార్గం సుగమం అవుతుందని పలువురు భావిస్తున్నారు. భవిష్యత్ పరిణామాలు నేపథ్యంలో ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

**దాడికి ప్రతీకారం తీర్చుకుంటాం**
**- కౌశిక్ రెడ్డి**

కాగా గృహనిర్బంధంలో ఉన్న కౌశిక్ రెడ్డి ఈ ఘటనపై ఘాటుగా స్పందించారు. పోలీసులు దగ్గరుండి తన ఇంటి పై దాడి చేయించారని విమర్శించారు. ఆంధ్ర వాళ్ళు వచ్చి తమపై దాడులు చేస్తే సహించేది లేదని, తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని, శుక్రవారం తమ తెలంగాణ పవర్ చూపిస్తామని ప్రకటించారు. ఒక ఎమ్మెల్యే తన గుండాలతో వచ్చి తమ ఇంటిపై దాడి చేసే వరకు పోలీసులు ఏం చేశారని ప్రశ్నించారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదన్నారు. తనపైన హత్యాయత్నం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయం నుండి ర్యాలీగా గాంధీ ఇంటికి శుక్రవారం వెళ్తామని ప్రకటించారు. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో సైబరాబాద్ కమిషనర్ కు ఫిర్యాదు కూడా చేశారు.

**కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి**
**- ఎంఎల్ఎ అరెకపూడి గాంధీ అరెస్టు**

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

బిఆర్ఎస్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన శేరిలింగంపల్లి ఎంఎల్ఎ అరెకపూడి గాంధీని పోలీసులు అరెస్టు చేశారు. కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో అరెకపూడి గాంధీతో పాటు ఆయన అనుచరులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కౌశిక్‌రెడ్డి సవాల్ చేసిన నేపథ్యంలో ఆయన ఇంటికి అరెకపూడి గాంధీ వెళ్లారు. కౌశిక్‌రెడ్డి ఇంటి బయట అరికెపూడి గాంధీ తన అనుచరుల ధర్నా చేపట్టడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కౌశిక్‌రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు కోడి గుడ్లు, టమాటాలు విసిరారు. కౌశిక్‌రెడ్డి ఇంట్లో గాంధీ ధర్నాకు దిగారు. కౌశిక్‌రెడ్డికి దమ్ముంటే బయటకు రావాలని, తాను ఇక్కడే ఉన్నానంటూ గాంధీ సవాల్ విసిరారు. వెంటనే పోలీసులు అరెకపూడి గాంధీతో ఆయన అనుచరులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.తెలంగాణలో ఒక ఎంఎల్ఎకే రక్షణ లేదని బిఆర్ఎస్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వం ఎలా రక్షణ ఇస్తుందని ప్రశ్నించారు. తనని హత్య చేయడానికే తన ఇంటికి వద్దకు వచ్చారని, రేపు ఉదయం 11 గంటలకు బిఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిస్తామన్నారు. ఇవాళ అరెకపూడి గాంధీ చేసిన చర్యకు రేపు ప్రతిచర్య ఉంటుందని కౌశిక్ రెడ్డిహెచ్చరించారు. అరెకపూడి గాంధీ కృష్ణా జిల్లా నుంచి హైదరాబాద్‌కు వచ్చారని, తాను నిఖార్సైన తెలంగాణ బిడ్డను అని తెలిపారు.

**సీఎం రేవంత్ ప్రోద్బలంతోనే కౌశిక్ రెడ్డిపై దాడి**
**- మాజీ మంత్రి హరీశ్ రావు**

కాంగ్రెస్ పార్టీ విద్రోహ, వికృత, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్ రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి వెంటనే కౌశిక్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదేం ప్రజాస్వామ్యం, ఇదేం ప్రజా పాలన, ఇదేం ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడంతో పాటు, వారినే ఉసిగొల్పి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాళ్లు, గుడ్లు, టమాటాలతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంది మార్బలంతో వెళ్లి దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పక్కా ప్రణాళికతోనే ఈ దాడి జరిగిందన్నది సుస్పష్టం. ఇంటి మీదకు వస్తామని ప్రెస్ మీట్‌లో ప్రకటించి, అనుచరులతో దాడి చేసినప్పటికీ నిలువరించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తీవ్రంగా విఫలమైందన్నారు. పట్టపగలు ప్రజాప్రతినిధి మీద జరిగిన ఈ దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పారు. దాడి చేసిన గాంధీని, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, సబిత ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణ రావు, గణేష్ గుప్తా, భండారు లక్ష్మణ్, రాష్ట్రనాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ కౌశిక్ రెడ్డి ని పరామర్శించి దాడిని ఖండిస్తూ మద్దతు తెలిపారు.



## తలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు హరీష్ రావ్

**- అడ్డుకోవడంతో కేశంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**ఆమనగల్లు,విశాలభారతి:**


బిఆర్ఎస్ అగ్రనేతలు హరీష్ రావు,వేముల ప్రశాంత్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులను హైదరాబాదులో అరెస్టు చేసిన పోలీసులు కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ముందు తరలించడంతో దీంతో కేశంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తమ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# జాతీయ విపత్తుగా ప్రకటించండి

మొదటిపేజీ తరువాయి

నివేదించారు. తెలంగాణలో వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ నెల 2న ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని వివరించేందుకు ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి అపాయింట్మెంట్ కోరారు. ఈ క్రమంలో అమిత్ షా అపాయింట్మెంట్ ఖరారు కావడంతో రేవంత్ రెడ్డి హుటాహుటిన బుధవారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

అమిత్ షాను కలిసి రాష్ట్రంలో వర్షాలు, వరదలు మిగిల్చిన అపార నష్టంపై పూర్తి వివరాలను సీఎం రేవంత్ రెడ్డి అందజేయనున్నారు. బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించనున్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. గ్రామీణ, మండల, జిల్లా స్థాయి రోడ్లు పెద్దఎత్తున దెబ్బతిన్న పరిస్థితులను వివరించనున్నారు. వరద బాధితులకు గత ప్రభుత్వం ఇస్తున్న పరిహారాన్ని పెంచిన విషయాన్ని తెలియజేయడంతో పాటు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కేంద్రానికి విన్నవించనున్నారు.బర్రెలు, గొర్రెలు, కోళ్లు లాంటివి మృతి చెందితే అందుకు పరిహారం చెల్లిస్తున్న విషయాన్ని కూడా అమిత్ షా దృష్టికి తీసుకెళ్లనున్నారు. జాతీయ విపత్తుగా ప్రకటించి ఆర్థిక సాయం చేయాలని కోరనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ప్రధానితో పాటు ఇతర కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ ఖరారైతే ముఖ్య



మంత్రి వారిని కలిసి వర్షాలతో జరిగిన నష్టం వివరాలు అందజేయనున్నారు. ఒకవేళ ప్రధానితో పాటు ఇతర కేంద్రమంత్రుల అపాయింట్మెంట్ ఖరారు కాకుంటే, సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ను కలిసే అవకాశం ఉంది. వీలు కుదిరితే రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా కలుస్తారని పీసీసీ వర్గాలు తెలిపాయి. సమయాన్ని దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై పార్టీ పెద్దలతో మాట్లాడే అవకాశం ఉందని నేతలు తెలిపారు. మరోవైపు పీసీసీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన మహేశ్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి కృతజ్ఞతలు తెలియజేయనున్నారు. ఈ నెల 15న జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని పార్టీ పెద్దలను ఆహ్వానించనున్నారు




# సెక్యూలర్ హైడ్రాను నడిపించాలి

మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఎల్పీనేత మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాజాసింగ్ మినహా బీజేపీ ఎమ్మెల్యేలంతా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పది అంశాలపై చర్చించినట్లు పార్టీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఈ నెల 20న 'రైతు దీక్ష' చేయాలని నిర్ణయించినట్లు మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. వరద ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో 'శ్వేతపత్రం' విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా కేంద్రాన్ని నిందించడం సబబు కాదని హితవు పలికారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై ముఖ్యమంత్రి, మంత్రులు ఒక్కో రకంగా మాట్లాడుతున్నారని బీజేపీ నేతలు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేల అనర్హతపై ప్రభుత్వం ఉద్దేశమేంటో స్పష్టం చేయాలన్నారు. వక్ఫ్ బోర్డు అంశంపై ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షం ముగ్గురి పేర్లు పంపించినప్పటికీ వలసదారుడు అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని దుయ్యబట్టారు.



## ఇస్కాన్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర

**వేల్పూర్ విశాల భారతి:** జాన్కంపేట గ్రామంలోని ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో గణేష్ శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారిని ఊరేగింపు చేస్తూ భక్తి కీర్తనలు ద్వారా గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపు అనంతరం హిందూ సనాతన ధర్మం గురించి గ్రామస్తులకు తెలియచెప్పారు. అనంతరం గ్రామంలోని కుటుంబాలకు భగవద్గీత పుస్తకాన్ని అందించారు. ఇట్టి ఊరేగింపు కార్యక్రమంలో పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం తమకు ఎంతగానో నచ్చిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం

- **ప్రజా పాలన దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, విశాలభారతి : ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు, ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం, మండలాలలో నిర్వహించే నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమాల పరివేక్షణకు అధికారులకు విధులు కేటాయించామని, ఆయా శాఖ అధికారులు సిబ్బంది షిఫ్టులవారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ పంచాయతీ సిబ్బంది, నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. పంచాయతీ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ ఆదికారులు భక్తులకు త్రాగునీటి ఏర్పాటు చేయాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించటానికి తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. గజ ఈతగాళ్ళని లైఫ్ జాకెట్లు



ధరించి సిద్ధంగా ఉండాలని మత్స్యశాఖ అధికారికి ఆదేశించారు. భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు యంత్రాంగం సలహాలు సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అదే విధంగా ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో 17వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల స్టాల్ ను ఏర్పాటు చేయాలని, స్టాల్స్ ఏర్పాట్లను చూడాలని డిఆర్డిఏ పిడి, ఇన్చార్జి జెడ్పి సీఈఓ వివి అప్పారావుకు తెలిపారు. ఆ రోజున జరిగే కార్యక్రమం పై డుస్ డోంట్డుస్ తయారు చేయాలని కలెక్టరేట్ సి సెక్షన్ అధికారులకు తెలిపారు. అన్ని పాఠశాలలో కాలేజీలలో, కార్యాలయాలలో ఉదయం 8 గంటలకల్లా కార్యక్రమం ముగించుకుని తొమ్మిది గంటలకల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావాలని అన్ని శాఖల అధికారులు తమ పూర్తి సిబ్బంది 17వ తారీఖున జరిగే ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, ఆర్డిఓ వేణు మనోహర్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సిపిఓఎల్ కిషన్, డి ఈ ఓ అశోక్ ,డి ఐ ఈ ఓ ఆర్ లక్ష్మణ్ నాయక్, డిఎస్సిడిఓకే లత, డి సి ఓ పద్మ ,జిఎం ఇండస్ట్రీస్ సీతారాం, తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

- **నేర నిరూపణలో సిసి కెమెరాలు చాలా కీలకం**
- **బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**

**బెల్లంపల్లి విశాల భారతి:** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బెల్లంపల్లి రెండవ పట్టణ పోలీస్ లు సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కలిపించగా బెల్లంపల్లి పట్టణంలోని బైక్ షో రూమ్ ల యజమానుల సహకారంతో 06 సిసి కెమెరాలు కాల్ టెక్స్ బ్రిడ్జ్ పై ఏర్పాటు చేయడం జరిగింది. బెల్లంపల్లి ఏసిపి, రవి కుమార్ బైక్ షో రూమ్ ల యజమానుల తో కలిసి ప్రారంభించారు. ఏసీపి, మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన బైక్ షో రూమ్ ల యజమానులకు అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన తెలిపారు. సీసీ కెమెరా ల ఏర్పాటు కు కృషి చేసిన సీఐ అఫ్జలుద్దీన్ , ఎస్ఐ మహేందర్ లని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు కస్టడీ......!

ఏదైనా ఒక కాగ్నజబుల్ క్రిమినల్ కేసు నమోదై ఆ కేసుకి సంబంధించి పోలీసు వారు నేర ఆరోపణలు ఎదురుకుంటున్న వారిని సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరుస్తారు తదనంతరం సెక్షన్ 167 సిఆర్పీసీ ద్వారా రిమాండు కు తరలిస్తారు అంటే జైలుకు పంపడం జరుగుతుంది. వారు ప్రతి 14 రోజులకు ఒకసారి కోర్టుకు ముందు హాజరు కావాలి. అయితే కేసు విచారణ కు సంబందించి కొన్ని సాక్ష్యాలు సేకరించిన పిమ్మట, తదుపరి విచారణ నిమిత్తం జైల్లో ఉన్న ఖైదీలను విచారణ చేస్తే తప్ప కేసుకు సంబంధించి మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చని పోలీసు వారు భావించినప్పుడు సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులో సెక్షన్ 167 సిఆర్పీసీ ప్రకారం ఒక పిటిషన్ వేసుకునే వెసలుబాటు ఉంది. అయితే అన్ని కేసుల్లో పోలీసు కస్టడీ అవసరమా అంటే కాదు కేసు యొక్క తీవ్రతను బట్టి ఉంటుందనీ దేశ సర్వోన్నత న్యాయస్థానం పలు సందర్భాల్లో అనేకమైన తీర్పులు వెలువరించింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు 2014 లో సత్యజిత్ బల్లుభాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ కేసులో పోలీసు కస్టడీ కి సంబందించిన ప్రాముఖ్యతను తెలియజేసింది. అయితే పోలీసు కస్టడీ పిటిషన్ వేసిన క్రమంలో వారు సంబంధిత మేజిస్ట్రేట్ ను పోలీసు కస్టడీ ఏందుకు అవసరం, నేరారోపణ ఎదుర్కొంటున్న వ్యక్తులను పోలీస్ కస్టడీ కి ఇస్తే తప్ప కేసుకు సంబంధించి కీలకమైన విషయాల సేకరణ ఎంత మేరకు అవసరమని మేజిస్ట్రేట్ ను సంతృప్తి పరచాలి.



ఒకవేళ మేజిస్ట్రేట్ పోలీసు వారు చెప్పిన వాదనలు గనుక సరిగ్గ లేవని భావిస్తే పోలీసు కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసే అధికారం కూడా ఉంది. ఒకవేళ పోలీసు కస్టడీ తీసుకున్న తరువాత నేరారోపణలు ఎదుర్కుంటున్న వారిపై పోలీసులు గనుక విచారణ సమయంలో బల ప్రయోగం చేస్తే వారి తరపున న్యాయవాది చేత పోలీసు కస్టడిని సరైన కారణాలు చెప్పి రద్దు చేయమని పిటిషన్ దాఖలు చేయవచ్చు. పోలీసు కస్టడీ సమయంలో కోర్టు ఆదేశాల మేరకు డిఫెన్స్ న్యాయవాది కూడా విచారణలో పాల్గొనే అవకాశం ఉంటుంది. విచారణ సమయంలో సాక్ష్య చట్టాన్ని, ఆర్టికల్ 14, 21 లను దృష్టిలో ఉంచుకోవాలి. లేకపోతే పోలీసులు కూడా చట్టానికి భాద్యులు కావాల్సి వస్తుంది.

**రాచకొండ ప్రవీణ్ కుమార్**
**న్యాయవాది వరంగల్**



## ఏపీ సీఎం చంద్రబాబుతో ఉత్తమ్ దంపతుల భేటీ

**మొదటిపేజీ తరువాయి**

కలిశారు.చంద్రబాబుతో సమావేశమైన ఉత్తమ్ దంపతులు.. తెలంగాణ, ఏపీలోని ప్రస్తుత రాజకీయ పరిణమాలపై చర్చించినట్టు సమాచారం. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల రెండు రాష్ట్రాల్లో వాటిల్లిన నష్టం గురించి కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. అయితే.. వీరి సమావేశం వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం కానీ.. ప్రభుత్వపరమైన కార్యాచరణ కానీ లేదన్నది ఉత్తమ్ సన్నిహితులు చెప్తున్న మాట. ఏది ఏమైనా చంద్రబాబు, ఉత్తమ్ దంపతుల సమావేశం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాధాన్యత సంతరించుకుంటోంది

## సైబరాబాద్ కమిషనర్ ఆఫీసు వద్ద టెన్షన్

**మొదటిపేజీ తరువాయి**

ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘటనపై ఫిర్యాదు చేసేందుకు హరీష్ రావుతో కలిసి కౌశిక్ రెడ్డి.. సీపీ ఆఫీస్‌కు వెళ్లారు. అదే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా సీపీ ఆఫీసు వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ క్రమంలో దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు, కౌశిక్ రెడ్డి మధ్య వాదనలు జరిగాయి. పాడి కౌశిరెడ్డి..పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. అడ్డుకోబోయిన పోలీసులపైకి వెలెత్తి చూపిస్తూ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వెంటనే కలుగుజేసుకున్న హరీశ్ రావు.. పాడి కౌశిక్ రెడ్డికి సముదాయించి పక్కకు పంపించారు. అనంతరం ఆయన పోలీసులతో మాట్లాడారు. దీంతో సీపీ ఆఫీసు వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.అనంతరం, సీపీ ఆఫీసు వద్ద హరీష్ రావు మాట్లాడుతూ.. ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చే వరకు



ఇక్కడే ఉంటాం. అరికెపూడి గాంధీ అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలి.అలాగే దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి.అరెస్ట్ చేయకుంటే కోర్టుకు వెళ్తామని తెలిపారు.ఈ ఘటనపై డీజీపీ ఉన్నత స్థాయి విచారణ జరపాలి. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇంటి వద్ద ధర్నా చేస్తామన్నారు. నార్సింగి పీఎస్‌లో గూండాలకు బిర్యానీలు పెడుతున్నారని,సీఎం డైరెక్షన్‌లోనే పోలీసులు పనిచేస్తున్నారన్నారు.



## పోలీసులకు హరీశ్ వార్నింగ్

**నీ పేరు ఏంది..**
**నాలుగేళ్ల తరువాత మళ్లీ వస్తాం..**
**అప్పుడు చూసుకుందాం**
**ఓ పోలీస్ అధికారిపై ఆగ్రహం**

**విశాల భారతి: స్టేట్ బ్యూరో:**

"నీ పేరు ఏంది.. నాలుగేళ్ల తరువాత మళ్లీ వస్తాం చూసుకుందాం" ఇది అన్నది ఎవరో చోటామోటా నేత కాదు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యేనే. ఆయన ఎవరో కాదు తన్నీరు హరీశ్ రావు. ఓ పోలీసుకు ఇచ్చిన వార్నింగే ఇది. ప్రస్తుతం హరీశ్ రావు వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సవాళ్ల పర్వం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఒకరిపై ఒకరు దూషించుకోవడం..పరస్పరం దాడులు చేసుకోవడానికి దారి తీసింది. ఇవాళ మధ్యాహ్నం అరికెపూడి గాంధీని అరెస్ట్ చేసిన పోలీసులు కాసేపటికి విడుదల చేశారు. దీంతో అరికెపూడిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు సీపీ కార్యాలయానికి వెళ్లారు. తమకు న్యాయం చేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని వారు అక్కడే కూర్చున్నారు. అనంతరం హరీశ్ రావు సహా మిగతా బీఆర్ఎస్ నేతలందరినీ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని తరలిస్తున్న క్రమంలో ఓ పోలీసుతో హరీశ్‌రావుకు స్వల్ప వాగ్వాదం జరిగింది. దీంతో ఆయన మాస్ వార్నింగ్ ఇచ్చారు. మరో నాలుగేళ్ల తరువాత బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు చూసుకుందాం అని హెచ్చరించడం గమనార్హం.



## వర్షా కాలంలో హెల్త్ సమస్యలు ఉన్నాయా..? ఈ బెస్ట్ ఫుడ్ తిని చూడండి

మొక్కజొన్న ఈ సీజన్లో ఎక్కువగా దొరికే ఐటమ్స్. వర్షాకాలంలో మొక్కజొన్నలు ఎక్కువగా వస్తూ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. మొక్కజొన్నలో మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం వంటి కణజాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి రుచితోపాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయట. రోజు కాల్చిన మొక్కజొన్న పొత్తు తింటే ఎలాంటి ఆరోగ్య ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**రోగనిరోధక శక్తి:**
మొక్కజొన్నలు విటమిన్ఏ, విటమిన్ బి పుష్కలంగా ఉన్నాయి. దీనిని కాల్చి తినడం వలన రోగనిరోధకశక్తి అధికంగా పెరుగుతుంది. అంతేకాకుండా ఆరోగ్యానికి అనేక విధాలుగా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది.

**జీర్ణ సమస్యలు:**
మొక్కజొన్నలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. మలబద్ధకంతో బాధపడేవారు కాల్చిన మొక్కజొన్న తింటే సమస్య నుంచి ఉపశమనం ఉంటుంది. అంతేకాకుండా దీనిని ఉడకబెట్టుకొని తిన్న మంచి ఫలితం ఉంటుంది.

**చెడు కొలెస్ట్రాల్:**
బయట ఫుడ్ తినడం వల్ల చాలామందికి చెడు కొలెస్ట్రాల్ పెరుగుతూ ఉంటుంది. అలాంటి వాళ్ళు మొక్కజొన్నలో కాల్చుకొని తినడం వల్ల ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. మొక్కజొన్నలో ఫైబర్ వంటి లక్షణాలు సమస్యను తగ్గించడానికి ఉపయోగపడతాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
శుక్రవారం,
13.09.2024
హైదరాబాద్


## గడువులోగా పెండింగ్లో ఉన్న
# ధాన్యాన్ని మిల్లర్లు ఇవ్వాలి

- రోజుకు 40 ఏసీకేల బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి




**వనపర్తి, విశాల భారతి:** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40 ఏ.సి. కె లు ఇచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో బియ్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యం అప్పగించింది ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం ఎంత అనే దానిపై మిల్లువారిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికీ జిల్లా నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అందువల్ల వచ్చే 20 రోజులు రోజుకు 40 ఏ.సి.కే ల చొప్పున బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి.టి. లను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏ.సి. కె లు ఇచ్చేవిధంగా సివిల్ సప్లై అధికారి, డి.యం సివిల్ సప్లై బాధ్యతలు తీసుకోవాలని, మిగిలిన 25 ఏ.సి.కే ల మూడి బియ్యం బాధ్యతలను ముగ్గురు డి.టి లకు అప్పగించారు. బియ్యం బాగా ఇచ్చే మిల్లులకు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని, ఇవ్వని రైస్ మిల్లులు బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందన్నారు. సెలవుతో సంబంధం లేకుండా ప్రతి రోజూ 40 ఏ.సి. కె ల ధాన్యం ఎఫ్.సి.ఐ కి వెళ్ళేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. షేక్ ఇర్ఫాన్, డి.టి.లు, తహసిల్దార్ మదన్ మోహన్ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన దివాకర్ గౌడ్



**కల్వకుర్తి, విశాల భారతి:** కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ను బిజెపి యువ నాయకుడు దివాకర్ గౌడ్ గురువారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ, పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ పై చర్చించినట్లు తెలిపారు.

## అయోధ్య బలరామ ఆకృతిలో
# గణేష్ విగ్రహం ఏర్పాటు



**వేల్పూర్ విశాల భారతి:** వేల్పూర్ మండల కేంద్రంలోని మహా యూత్ ఆధ్వర్యంలో అయోధ్య బలరామ ఆకృతిలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయోధ్యలో ఏ విధంగా బలరాముని విగ్రహం ఉందో అదే విధంగా ఉట్టిపడేలా విగ్రహాన్ని, డెకరేషన్ చేసి ఔరా అనిపించారు. మహా యూత్ వారు ప్రతి సంవత్సరం భిన్నంగా కార్యక్రమాలు నిర్వహించడం వేల్పూర్ మండల కేంద్రంలో ఒక సంతోషకరమైన విషయమని గ్రామస్తులు కొనియాడారు. ఇట్టి విగ్రహాన్ని బొంబాయి నుండి తీసుకువచ్చినట్లు మహా యూత్ సభ్యులు తెలిపారు. వీరు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా యూత్ వారు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమాలలో హిందూ సాంప్రదాయ ఉట్టి పడేలా నిర్వహించడం ఆనందదాయక విషయమని గ్రామస్తులు కొనియాడారు.



## సీతారాం తండాలో నిత్యవసర వస్తువులు పంపిణీ


**డోర్నకల్, విశాలభారతి:** మరిపెడ మండల ఆకేరు వాగు ముంపుకు గురైన సీతారాం తండావాసులకు, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. సీతారాం తండలో ఉన్న 50 కుటుంబలకు నిత్యవసర వస్తువులు మాజీ ఎంపీటీసీ నామ, శోభారాణి, పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తన వంతు సహాయంగా మానవ దృక్పథంతో సహాయం అందించిన ఇస్లావత్ నగేష్ ను మాజీ ఎంపీటీసీ తండావాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య ,మహేష్ ,జి రెడ్డి ,రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనది

**శాలిగౌరారం, విశాలభారతి:** వామపక్ష యోధుడు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల భైరవునిబండ గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీతారాం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ స్థాయికి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనదని అభిప్రాయపడ్డారు. నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీతో కలిసి 200414 వరకు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర వహించాడు.భారతదేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారు లేకపోవడం దేశ రాజకీయాలకు తీరని లోటు అన్నారు.

# మొదలైన కూల్చివేతలు




- హైడ్రా తరహాలో వాడ్రాలాలంటూ ముందుగా విశాల భారతి దినపత్రికలో కథనం
- నాలా, బఫర్ జోన్ ఉన్న ఇండ్లను కూల్చివేతపై నోటీసులు జారీ..
- 17 మందికి ఇంటి యజమానులకు నోటీసులు
- అక్రమంగా నిర్మించిన వారిలో మొదలైన గుబులు
- నోటీసులు ఇచ్చిన యజమానులు లోకల్ బాడి కలెక్టర్ వినతులు.


హైడ్రాలో కూల్చివేతలు..జిల్లాలో ప్రకంపనలు

**వనపర్తి,విశాలభారతి:**

హైడ్రా తరహాలో వాడ్రా రానున్నట్లు ముందస్తుగానే అంచనా వేసి విశాల భారతి తెలుగు దినపత్రికలో శీర్షిక కథనం ప్రచురించింది. తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో జిల్లాలో ఉన్న నాలా, బఫర్ జోన్, ఎఫ్ టిఎల్ వంటి పరిధిలో ఉన్న వాటిని కూల్చివేతకు యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి జిల్లాలో అక్రమంగా కట్టిన అక్రమదారులకు వణుకు పుడుతుంది. (వనపర్తి డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్) అమలకు శ్రీకారం గురువారం మొదలైంది. ఇప్పటికే ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. నల్లచెరువు పరిధిలో ఉన్న బఫర్ జోన్ లో ఉన్న అక్రమ వెంచర్ కు సంబంధించిన చెరువుకు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారు. మున్ముందు మరి ఎన్ని కూలుస్తారో అన్న భయంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డగోలుగా డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి కాజేసిన చేసిన డబ్బు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించిన వారి ఆశలకు నీళ్లు చలినట్టయింది.

**స్థానిక ఎమ్మెల్యే కార్యరూపం దాల్చే ఛాన్స్ ఉందన్న కామెంట్ నిజమైంది...!!**

బిఆర్ఎస్ నాయకులు దశాబ్ద కాలంగా అడ్డగోలుగా దేవాదాయ భూములు, చెరువులో ఉన్న బఫర్ జోన్, నాలాలు , ఎఫ్ టి ఎల్ పరిధిలో వాటిని ప్రోత్సహించినందు వల్లే భారీగా కూర్చున వర్షాలకు వరదల్లో ముంపుకు గురవుతున్నామని అలాంటి అక్రమ కట్టడాలకు హైడ్రాక్ తరహా లాంటి వాడ్రా త్వరలో కార్యరూపం దాల్చే ఛాన్స్ ఉందని కామెంట్స్ చేసిన స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి మాట నిజమైంది. ఇప్పటికే మరికుంట పరిధిలో వెంచర్లో కొనుగోలు చేసి ఇల్లు కట్టుకున్న యజమానులకు 11 మందికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, అలాగే తాళ్లచెరువులో ఆరు మంది ఇంటి యజమానులకు నోటీసు జారీ చేసామని మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ తెలిపారు. మిగతా వాటిని కూడా కూల్చేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆక్రమణదారులు , రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు కొందరు ఇప్పటికే ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనాప్పటికీ ఎవరిని ఉపేక్షించడకుండా పార్టీలకు అతీతంగా హైడ్రా లాంటి సమస్య ఉండడంవల్ల భవిష్యత్తుకు మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. చెరువులను, కుంటలను అన్యకాంతం అవుతున్న భూములను ప్రభుత్వం పరిరక్షించేందుకు ఈ తరహాలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.



## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట, విశాలభారతి:** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కౌన్సిలర్ లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి, 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మణ కళ్యాణ మండపం సమీపంలో 31వ వార్డు లో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద గణపతి నవరాత్రుల మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం దాత బోగ హరీష్, సుమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విఘ్నాలు తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా కరుణించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వరకాల ఓంకార్, పవన్ చారి, చంద్రశేఖర్, సూర్య ప్రకాష్, బిక్షం నాయక్, బ్రహ్మాండ్లపల్లి సంతోష్, వెంకట్రావు, అహ్మద్ పాషా, వెంకన్న, విష్ణు, అదిల్, భార్గవ్, శ్రీనివాస్, నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి మరణం
# సీపీఎం ఉద్యమానికి తీరని లోటు

**జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి :** గత నెల 19 నుండి చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఐఎం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటుఅని భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని విద్యార్థి దశ నుండి ఈరోజు వరకు విరామం ఎరగక విప్లవ సాధన కోసం అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వాములై సమ సమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, దండ వెంకటరెడ్డి, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, కొప్పుల రజిత, జిల్లపల్లి నరసింహారావు, మద్దెల జ్యోతి, మేకన బోయిన శేఖర్, సైదమ్మ, చిన్నపంగా నరసయ్య, నాయకులు ములకలపల్లి రాములు, వల్లపు దాసు సాయికుమార్ పాల్గొన్నారు.




## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**భీమదేవరపల్లి, విశాల భారతి:** బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. అధిష్టానం నిర్ణయించిన సభ్యత్వాల కంటే అదనంగా చేసేందుకు మండల నాయకులతో ఇంటింటికి తిరుగుతూ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అహర్నిశలు కష్టపడి సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా సింగ్ ,సారయ్య, కిషన్, సదానందం, శ్రీనివాస్ ,రాజు, రమేష్ , రవీందర్, సదానందం, మల్లారెడ్డి, ప్రతాప్, కర్ణాకర్, సాయి పాల్గొన్నారు.



## 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐదే

**భీమదేవరపల్లి, విశాల భారతి:** పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐదేనని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళ పల్లి శ్రీనివాస్ రావు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు గురువారం మండలం లోని ముల్కనూర్ స్వతంత్ర సమరయోధుల భవనంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ పోరాటంను వక్రీకరించి, అసత్య ప్రచారం చేసే ఆర్ఎస్ఎస్ బిజెపి తిప్పి కొట్టండి అని పిలుపునిచ్చారు. తెలంగాణలోని ప్రతి పల్లెలో గ్రామాల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ప్రజలకు తెలుసు అని అసత్య ప్రచారం చేస్తున్న బిజెపి,ఆర్ఎస్ఎస్ లాంటి వారికి వేన్నతో పెట్టిన విద్య అని అన్నారు. తెలంగాణలో నిజాం నిర్లక్ష్యపు తత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరల గడిలా పాలన నుండి గ్రామ గ్రామాల సంఘాలుగా ఏకమై లక్షల మంది తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన 4500 రక్త తర్పణతో పది లక్షల ఎకరాల భూమిని పంచి,3000 గ్రామాలను విముక్తి చేసిన ఘనత సిపిఐదే అన్నారు. సాయుధ పోరాటంలో పాల్గొన్న షేక్ బందగీ, సోయబుల్లాఖాన్, సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చిన మక్ ధూమ్ మొయినుద్దీన్ లాంటి వారు ముస్లింలేనని తమ జీవితాలను త్యాగం చేశారని శ్రీనివాసరావు గుర్తుచేశారు. అనంతరం మండలంలోని స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బొజ్జపూర్ వెంకటయ్య, కోటపాక రవి, ఆదరి రమేష్, సంజీవరెడ్డి, కిషన్, రాజనరసు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమాలు



**వేల్పూర్ విశాల భారతి:** వేల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. వేల్పూర్ మండల కేంద్రంలోని గాంధీ గణేష్ ఆధ్వర్యంలో అలాగే పోచంపల్లి గ్రామంలో శ్రీరామ్ యూత్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి హోమాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే పడగల్ అంక్సాపూర్, కుకునూరు, కోమన్ పల్లి, తదితర గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్తిభావంతో గణేష్ ఉత్సవాలు

- రూ. 10 వేలు చందా సమర్పించిన దొంతగొని సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులు
- ఘనంగా శివాజీ యూత్ అసోసియేషన్ పాత మాల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండలంలోని శివాజీ యూత్ అసోసియేషన్ పాత మాల్ గ్రామంలో ఈదమ్మ దేవాలయంలో కొలువు తీరిన గణనాధుడి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం దొంతగోని సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులు రూ. 10వేలు చందా గణేష్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో , అంగరంగ వైభోగంగా జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు సత్యనారాయణ కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొంతగోని శ్రీకాంత్ గౌడ్ , వెంకటేష్,సత్తయ్య,కృష్ణ, ఆంజనేయులు, ఐలయ్య, గణేష్, రమేష్, విజయ్, శివలింగం, ఈశ్వరయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో పార్టీని తీసుకెళ్ళాలి

- భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ అయిదేళ్ల తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది. గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ భువనగిరి పార్లమెంటరీ లీగల్ సెల్ కన్వీనర్ జరుపల విజయ్ నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో త్వరలో జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాలను గెల్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. క్షేత్ర స్థాయికి పార్టీని తీసుకువెళితేనే ఇది సాధ్యమని, అందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# ఘనంగా కొండా విజయ్ జన్మదిన వేడుకలు

- రక్తదాన శిభిరం ఏర్పాటు
- బ్లడ్ డొనేన్ చేసిన అభిమానులు
- రక్తదానం ప్రాణదానంతో సమానం
- పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** రక్తదానం ప్రాణదానంతో సమానమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ అన్నారు. గురువారం హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ జన్మదినాన్ని సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హోఫ్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, ఎమ్మెల్యే గాంధీ, మిత్రులు, అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ రక్తదాన శిభిరంలో సుమారు వంద మంది స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు.ఈ మేరకు పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. ముఖ్యంగా హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని హోఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే హోప్ ఫౌండషన్ ఆధ్వర్యంలో నిరంతరం పేదలకు, విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు.
మున్ముందుకు కొండ విజయ్ కుమార్ పేదలకు తన సేవలను మున్ముందుకు ఇలానే కొనసాగించాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అనంతరం హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని హోఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే తన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులకు, అలాగే మిత్రులు, అభిమానులు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, నాయకులు మల్లికార్జున్ శర్మ, మిద్దెల మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కాశినాథ్, శాంతి భూషణ్ రెడ్డి, ఘాలి కృష్ణ, మహిపాల్ రెడ్డి, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, మారం వెంకట్, రాజశేఖర్, మారం ప్రసాద్, పుట్ట వినయ్ కుమార్, బిక్షపతి సాగర్, శంకర్ ముదిరాజ్, శర్ఫుద్ధిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తాం

- అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**కొత్తగూడెం, విశాలభారతి:** పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్షమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత సుజాతనగర్ పరిధిలోని సింగ భూపాలెం చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగా, ఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. గంగాదేవి గుప్పలో వరదలకు గల్లంతయిన జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ తర్వాత పాల్వంచ, జగన్నాధపురంలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, కొండా వెంకన్న, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, చీకోటి కార్తీక్, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక పరిష్కారం వద్దు

- శాశ్వతమే ముద్దు ఎమ్మెల్యే శ్రీగణేష్



**విశాలభారతి, కంటోన్మెంట్:** నియోజకవర్గంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని మొండ డివిజన్ లోనీ టీచర్స్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదురుకొంటున్న సమస్యలన ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారు. కాలనీ పక్కన ఉన్న పాలిటెక్నిక్ కాలేజ్ నుండి డ్రైనేజీ టీచర్స్ కాలనీలోకి రావడంతో వాసన భరించలేకపోతున్నామని వివరించారు.ఈ కారణంగా కాలనీలో విపరీతమైన దోమల బెడదకు గురవతున్నామని స్పష్టం చేశారు.సమస్యను విన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటేనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తీవ్రతరను తెలియజేశారు. మరోవైపు అనారోగ్య సమస్యలకు రాకుండా చర్యలు తీసుకుని,సమస్యను పరిష్కరించాలని సూచించారు. సమస్యలకు తాత్కాలిక పరిష్కారం చేయకుండా , శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. మరోవైపు డ్రైనేజీ పనులు పూర్తయ్యాకే రోడ్ వెయ్యాలని,రోడ్ వేశాక డ్రైనేజీ తవ్వితే ఖర్చు పెరుగుతుందని తెలిపారు. వేసిన రోడ్డు తవ్వడం మళ్లీ వేయడంతో ప్రజాధనం వృదాగా ఖర్చు చేయడమే తప్పా సమస్య జఠిలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్స్ వర్క్స్ మారెడ్ పల్లి జి.ఎం వినోద్ కుమార్, వాటర్ వర్క్స్ డి.జి.ఏం విద్యాసాగర్ , మేనేజర్ స్రవంతి , సానిటేషన్ అధికారులు, మాజీ కార్పొరేటర్ బద్రినాథ్ యాదవ్ ,సదానంద్ గౌడ్ , తేజ్ పాల్ , సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి చేయడం హేయమైన చర్య

- ఆంధ్రా గూడాలతో అరికెపూడి దాడులకు పాల్పడటం పై ఆగ్రహం
- సంస్కార హీనుడు అరికెపూడి గాంధీ
- ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా..?
- ప్రజలు అందుకేనా గెలిపించింది..?
- నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తాట తీస్తాం
- బ్రోకర్లు ఎవరో ప్రజలకు తెలుసని స్పష్టం
- అరికెపూడికి దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్
- కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని ఊసరవెల్లిలా మాటలు మార్చుతున్నారని మండిపాటు
- ఎమ్మెల్యే అరికెపూడిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని బిఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ఆంధ్రా గూండాలను దాడికి ఉసి గొల్పిన అరికెపూడి గాంధీ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. బూతులతో పాడి కౌశిక్ ను తిట్టారని, అదే మాటలు తాము అనలేక కాదని, తమకు సంస్కారం ఉంది అని వెల్లడించారు. అరికెపూడి గాంధీ ఓ సంస్కార హీనుడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో చేరింది వాస్తవాం కాదా..? అని నిలదీశారు. మగాడిలా రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు చేసేవన్ని సవత పనులు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భారాస నేతలను నోటికి ఏది వస్తే అది అంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గురువారం రవీందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఓ ప్రజాప్రతినిధిగా ఉంటూ మాట్లాడాల్సిన మాటలు అవేనా అని గాంధీని ప్రశ్నించారు. అరికెపూడికి కొంచెం సంస్కారం ప్రసాధించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. శేరిలింగంపల్లి ప్రజలకు ఇప్పుడిప్పుడే నీ బుద్ధి తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన నువ్వు ప్రతిపక్ష పార్టీపలో ఉన్నట్లు ఎలా అవుతుందని నిలదీశారు. ముందు శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కోరారు. ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని ధ్వజమెత్తారు. భారాసను విమర్శించే అర్హత అరికెపూడి గాంధీకి లేదని రవీందర్ యాదవ్ అన్నారు.గులబీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. బ్రోకర్ లు ఎవరో శేరిలింగంపల్లి ప్రజలకు బాగా తెలుసని వెల్లడించారు. త్వరలోనే తగిన బుద్ధి చెప్పేందుకు భారాస కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రవీందర్ యాదవ్ అన్నారు.



# గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉల్ నభి ఊరేగింపుపై పోలీస్ నిఘా

**విశాలభారతి,సీటీ బ్యూరో :** వారం రోజుల్లో రెండు పండగలు ఉరేగింపులు.ఒకవైపు గణేష్ నిమజ్జనం, మరోవైపు మిలాద్ ఉల్ నభి ఊరేగింపు కేవలం వారం రోజుల మద్యలో రెండు పండగలు ఊరేగింపులు రావడంతో పోలీస్ లు నిఘా పెంచారు. పాత నగరంలో పోలీస్ లు భద్రత పై దృష్టి పెట్టారు. హిందువులు, ముస్లింలు అధిక సంఖ్యలో ఉంటే ఈ ప్రాంతంలో ముందస్తు భద్రత పై దృష్టి పెట్టారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్థానిక డీసీపీలు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి భద్రత పై తీసుకోవల్సిన చర్యల పై సమగ్రంగా చర్చించారు.మరోవైపు ఊరేగింపు కార్యక్రమాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ రెండు జోన్లలో నివసించే విభిన్న మిశ్రమ జనాభా కారణంగా అత్యంత సున్నితమైన ప్రాంతాలని తెలిపారు.అధికారులు ధైర్యంగా, స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు, కమ్యూనల్ రౌడీలపై, ఇతర సంఘ విద్రోహ శక్తులపై నిఘా ఉంచాలని, మత సామరస్యానికి భంగం కలిగించే వారికి కౌన్సిలింగ్ చేసి బైండోవర్ చేయాలని ఆదేశించినారు. సిబ్బంది స్వీయ ప్రేరణతో, తమ పనులను చేయడంలో దృఢంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి మానసికంగా సిద్ధంగా ఉండాలని, వారి విధులు నిర్వహించే ప్రయత్నంలో ఎటువంటి అవరోధాలు ఎదురైనా మీ వెంట నేనుంటానని పోలీసు కమిషనర్ భరోసా ఇచ్చారు. స్పెషల్ బ్రాంచ్ (SB) అధికారులు ఇటీవలి చోటు చేసుకున్న కొన్ని సంఘటనల పై ఉన్నతాధికారులకు వివరించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సజావుగా సాగడానికి క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందుల గురించి తెలియజేశారు.ఊరేగింపు వాహనాలు,విగ్రహాల ఎత్తును పరిగనలోకి తీసుకుని వాటికి తగ్గట్టుగా నిర్ధేశిత మార్గాలలో వెళ్ళేలా చూడాలని సూచించారు.ఊరేగింపు మార్గాలలో రద్దీని తగ్గించి ఊరేగింపులు సజావుగా సాగేలా చూడాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పటేల్ కాంతిలాల్ సుబాష్, తూర్పు జోన్ డీసీపీ B.బాలస్వామి, ట్రాఫిక్ డీసీపూ N.అశోక్ కుమార్ ,టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ .అండె శ్రీనివాసరావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాసులు

**కల్వకుర్తి, విశాల భారతి** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గంప శ్రీనివాసులను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి గత 35 సంవత్సరములుగా ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సారి శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి అధ్యక్షున్ని ఎన్నుకోవడానికి వాసవికన్యకాపరమేశ్వరి దేవి దేవస్థాన చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు శివ్వ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్, పూర్వ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దాచేపల్లి శ్రీనివాసులు, వాస శేఖర్ సభ్యులు గంధం ప్రసాద్, సంబు ముత్యాలు, బచ్చు మోహన్ బాబు, గందే రవి, వాసవి క్లబ్ అధ్యక్షుడు చిదిరె శ్రీనివాసులు, కంది ప్రవీణ్, కొండూరు కృష్ణయ్య మరియు ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# విశాలభారతి ఎఫెక్ట్.. పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు

- వైద్య అధికారి కారం మధు
- ముమ్మరంగా ప్రధమ చికిత్స కేంద్రాల తనిఖీ



**కరకగూడెం, విశాలభారతి:** విశాల భారతి తెలుగు దినపత్రికలో "ఎంబిబిఎస్ కు సమానంగా ఆర్ఎంపీ వైద్యం" అనే కథనం ప్రచురించడంతో, ఈ కథనానికి వెంటనే మండల వైద్యాధికారి కారం మధు స్పందించి మండల పరిధిలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను, రక్త పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ వైద్య అధికారి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కొన్ని ప్రాథమిక చికిత్స కేంద్రాలలో ఎంబీబీఎస్, ఎమ్మెస్, వైద్యులు రాయలేని అవసరం లేని వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు. మండల పరిధిలోని బట్టుపల్లి, కరకగూడెం, ప్రధాన కేంద్రాలలో ఉన్న ప్రధమ చికిత్స కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కొన్ని ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలు అనుమతులు తీసుకొనీ వాటిని పునరుద్ధరించకుండా పరీక్షలు నిర్వహిస్తూ ఉండడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రథమ చికిత్స కేంద్రంలో స్థాయికి మించి వైద్యం చేస్తున్నారని సమాచారం రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో తనిఖీలు నిర్వహించానని చట్ట విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందిని ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా పరీక్షలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు నిర్వహిస్తే టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధులు పాజిటివ్ రావడంలేదని ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో చేస్తే పాజిటివ్ వస్తున్నాయని ధనార్జన కోసమే ఇలా చేస్తున్నారని వారిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. నిబంధనలకు లోబడి ఎవరైన వైద్యం చేయాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.







# ఉపాధ్యాయులు భావి సమాజ నిర్దేశకులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పటాన్ చెరు,విశాలభారతి:** ఉపాధ్యాయులు భావి సమాజ నిర్దేశకులని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన చెప్పారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వస్తున్నారని అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు పీపీ రాథోడ్, జెమిని కుమారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరనిలోటు

- సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న



**పినపాక, విశాలభారతి:** వామపక్ష ఉద్యమాలకు ఏచూరి ఒక ఐకాన్ అని సీపీఎం పినపాక మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న అన్నారు. గురువారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగాఎన్నో ప్రజా సమస్యలపై పోరాడారన్నారు. ఆయనను కోల్పోవడం గురించి విని చాలా బాధపడ్డానన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరని లోటని ఆయన కుటుంబసభ్యులకు హృదయపూర్వక సానుభూతిని తెలిపారు.



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి మరియు చినుకని మల్లేష్ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను చౌటుప్పల బస్ స్టేషన్ సమీపంలో దగ్ధంచేయడం జరిగింది. అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను విమర్శిస్తూ, జాతి ఐక్యతను దెబ్బతీసే విధంగా మాట్లాడడం, ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొట్టే ఆలోచన, కుట్రతో భారతీయులను అవమానపరిచే విధంగా మాట్లాడడం, భారతీయులతో పాటు యావత్ ప్రపంచం గమనించింది. భారత దేశం, భారతీయ పౌరులను ఉద్దేశించి రాహుల్ గాంధీ విదేశీ వేదికలకపై మాట్లాడటం బాధాకరం. దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇప్పటికైనా రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు, వెకిలి చేష్టలు మానుకోవాలని, రాహుల్ గాంధీ లాంటివారు భారతదేశానికి ప్రమాదకరమని విదేశాల నుండి రాగానే రాహుల్ గాంధీని అరెస్టు చేసి జైల్లో పెట్టాలి, ఇలాంటి వారి నాయకత్వంలో పని చేస్తున్నందుకు కాంగ్రెస్ శ్రేణులు సిగ్గుపడాలని, సిక్కులని ఊచకోత కోసిన చరిత్ర రాహుల్ కుటుంబానిది, మళ్లీ సిక్కుల విషయంలో మొసలి కన్నీరు కారుస్తూ, వారిని విడదీసి కలిస్తాన్ ఉద్యమాన్ని పెంచి దేశానికి ప్రమాదం తెచ్చిపెట్టే రాహుల్ మాటలు నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, కైరంకొండ అశోక్, ఉబ్బు బుచ్చయ్య, హూడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, రాధారపు సత్తయ్య, ఫకీరు శ్రీనివాసరెడ్డి, లగ్గొని రాసిన పాండు, వనం ధనుంజయ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, నల్ల శివప్రసాద్, తోకల సాయి, తేలుకుంట్ల శ్రీధర్, మన్నె ప్రతాపరెడ్డి, కట్ట కృష్ణ, కాయితి ముత్యాలు, పరణి శ్రీనివాసరెడ్డి, మందుల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ విద్యా మందిర్ స్కూల్లో పోషణ మాసం

- కిశోర్ బాలికలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి
- అంగన్వాడీ సూపర్వైజర్ ఉషారాణి

**మరిపెడ,విశాలభారతి:** ఎల్లంపేట సెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ ఉషారాణి, ఆధ్వర్యంలో భారతి విద్యా మందిర్ స్కూల్లో కిశోర్ బాలికలకు పోషణ మాసం గురించి ఉషారాణి మాట్లాడుతూ కిశోర్ బాలికలు ఆరోగ్యకరమైన, ఆహారం తీసుకుంటే రక్తపోటు తగ్గకుండా, మరియు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని,ఆకు కూరగాయలలో ఉండే విటమిన్, ల గురించి బాలికలకు వివరించడం తోపాటు, ఎనిమీషియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా మందిర్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, నిరంజనీ, అంగన్వాడి టీచర్లు కుమ్మరిగుంట్ల జ్యోతి, గుగులోతు కవిత, బి పద్మ, జి శ్రీలత, ఆశ వర్కర్ ఎస్ కె నజీమా అధిక సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.



# వైద్యులు విజేందర్రావు ఇకలేరు

- పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బొమ్మెర శ్రీనివాస్

**కొత్తగూడెం, విశాలభారతి:** పట్టణ ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు విజేందర్ రావు 95 సంవత్సరాలు బుధవారం మధ్య రాత్రి ఆయినా స్వగృహంలో స్వర్గీయులైనారు. వారికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ గురువారం పూలమాలలు వేసి జోహార్లు అర్పించి విజేందర్ రావు సేవలను కొనియాడారు. ఆయన అంబేద్కర్ వాది, మానవతావాది, అయినా వైద్య వృత్తిలో ఎందరికో ఎన్నో సేవలు చేసిన మహా వ్యక్తి అని తెలియజేశారు. ఆయనకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి తరపున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ అయినా ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి దేవుడు ఓదార్పు కలగజేయాలని కోరారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఉద్యోగ సంఘాల నాయకులు కొమ్ము శ్రీరాములు,బీఎస్పీ పార్టీ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు చదలవాడ సూరి, మాదిగ ఐక్య సంఘాల వేదిక నాయకులు వేల్పుల భాస్కరు, షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కత్తి బాలకృష్ణ, మాల మహానాడు జిల్లా నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ అభియాన్

**పినపాక, విశాలభారతి:** మండల వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో గురువారం నాడు పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత, ప్రీస్కూల్ కార్యక్రమాలు, ఆరోగ్యలక్ష్మి, భోజనం అన్ని విషయాల పైన అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడంతోపాటు పోషణ ప్రతిజ్ఞ , ప్రీస్కూల్ ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోషణ మాసంలో భాగంగా అన్ని విధాల పోషకాహారాల గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీస్కూల్ ఆటపాటలతో అవకాశాలను కల్పిస్తూ నేర్చుకునే విధంగా ప్రీస్కూల్ కిట్ మెటీరియల్ ను అందించడంతోపాటు, అంగన్వాడి టీచర్లు ప్రీస్కూల్ విద్యను ఏ విధంగా పిల్లలకు నేర్పించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పోషణ మహా సమన్వయకర్త నాగేశ్వరరావు, సూపర్వైజర్ భద్రమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయులు సోనా, అలివేలు, సావిత్రి, తదితరు అంగన్వాడి టీచర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వ్యవసాయ శాఖ అధికారుల జాడ ఎక్కడ?

- గొడిశాల రామనాధం
- రైతుకు బిల్లులు ఇవ్వని ఫెర్టిలైజర్ షాపులపై చర్యలేవి?
- వ్యవసాయ శాఖ అధికారుల మౌనం దేనికి సంకేతం



**పినపాక, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో గ్రామ గ్రామాన పుట్టగొడుగుల్లాగా ఫెర్టిలైజర్ షాపులు వెలుస్తున్నాయి. గల్లి గల్లిలో కిరాణా కొట్టు ఎలా ఉంటుందో ప్రతి గ్రామంలో రెండు అంతకుమించి ఎరువుల దుకాణాలు వెలుస్తుండటం ఆశ్చర్యం. నాణ్యతలేని ఎరువులు, దిగుబడిని తక్కువగా ఇచ్చే విత్తనాలను రైతులకు బిల్లులను ఇవ్వకుండా వారికి ఎటువంటి ఆధారాలు లేకుండా చేయడం మూలాన ప్రతి సంవత్సరం రైతులు తాము కష్టపడి పండించిన పంటను నష్టపోతున్నారు. ఇదే సమస్యపై బయ్యారం క్రాస్ రోడ్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం చంద్ర ఫెర్టిలైజర్ బాధితుడు రైతు అంకతిసిద్ధయ్యతో కలిసి పురుగుమందుల షాపు యజమానుల మోసపూరిత విధానాలను పాత్రికేయుల సమక్షంలో దుయ్యబట్టారు. ఈ సందర్భంగా గోడిశాల రామనాథం మాట్లాడుతూ రైతు కష్టం మట్టిలో కలిసిపోవడానికి వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని, పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలను నిర్వహించకపోవడం ఎటువంటి రసీదులు లేకుండా రైతులతో లావాదేవీలు జరుపుతున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. జానంపేట గ్రామంలో గల సతీష్ ఫెర్టిలైజర్ షాప్ నందు ప్రతి రైతుకు తన వద్ద కొనుగోలు చేసిన వస్తువుకు రసీదును ఇవ్వడమే కాకుండా ఎంఆర్పి ధర కంటే తక్కువగా ఎరువులు, పురుగుమందుల విక్రయాలను జరపటం మా దృష్టికి వచ్చిందని ఇదే విషయంపై వారిని సంప్రదించగా రైతన్న సంక్షేమమే నా లక్ష్యమని అధిక వడ్డీల పై నాకు ఆశ లేదని ఆ షాపు యజమాని సమాధానం చెప్పడంతో తాను చాలా సంతోషపడ్డానని, సతీష్ అనే తనను ఆదర్శంగా తీసుకొని మండలంలో ఉన్న ప్రతి ఫెర్టిలైజర్ షాపు యజమాని రసీదులతో కూడిన విక్రయాలను జరపాలని అన్నారు. తాను చేస్తున్న వ్యవసాయ పనుల నిమిత్తం బయ్యారం క్రాస్ రోడ్ నందు గల చంద్ర ఫెర్టిలైజర్ షాప్ నందు వ్యవసాయానికి పెట్టుబడిగా ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పనుల నిమిత్తం తీసుకోవడం జరిగిందని, నాకు రసీదు ఇవ్వకపోవడమే కాకుండా తాను తీసుకుంటున్న ఎరువు పురుగుమందులకి వడ్డీని వేయడం జరిగిందని తాను వాడిన పెట్టుబడి సాయం 1,60,000 ఉంటే 10 రూపాయల వడ్డీతో 3 లక్షల పైచిలుకు నగదుతో మాకు చెల్లించాలని చంద్ర ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఒత్తిడి తేవడంతో బాధిత రైతు ఎంత మాట్లాడినా వినకపోవడమే కాకుండా బెదిరింపు చర్యలకు పాల్పడటం, రైతు యొక్క వాహనాన్ని గుంజుకోవటం జరగటంతో మనస్థాపానికి గురైన రైతు తన కష్టానికి తాను చేసిన పనికి ప్రతిఫలం దక్కకపోవడమే కాకుండా అవమానానికి గురి కావడం మూలాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో తన సమస్యపై సదరు షాపు యాజమాన్యంపై ఫిర్యాదు చేయనున్నట్లు తన బాధను పాత్రికేయుల సమావేశంలో తెలియపరిచారు.

# మానవత్వం చాటుకున్న ఎస్పీ రోహిత్ రాజ్

- తన వద్ద పని చేసే గన్ మెన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కొత్తగూడెం, విశాలభారతి:** షేక్ ఇమామ్ పి సి నెంబర్ ఏ ఆర్ పి సి1148 భద్రాచలం ఏ ఎస్ పి ఆఫీసులో గన్ మాన్ గా గత మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ అయినా రోహిత్ రాజ్ కుమార్ గతంలో భద్రాచలం ఏఎస్పీగా ఉన్నప్పుడు వారి వద్ద గన్ మాన్ గా చేశాడు. ఇమామ్ తన పిల్లలలో షేక్ రెహమాన్(19) మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. తనకు వచ్చే జీతంతోనే అటు కుటుంబ పోషణ ఇటు తన పిల్లోడి వైద్య ఖర్చులను భరిస్తూ ఇబ్బంది పడుతూ ఉండేవాడు. నాడు ఒకానొక సందర్భంలో ఇతని పరిస్థితిని తెలుసుకొని రోహిత్ రాజ్ కుమార్ ఎస్పీ నాటినుండి నేటి వరకు తనకి ఆర్థిక సాయం సాయం చేస్తూ తన మిగతా పిల్లలకి ఉన్నత విద్య కై మార్గం నిర్దేశకం చేస్తూ ఉన్నారు. తాను బదిలీపై వేరే జిల్లాకు వెళ్లిపోయిన కూడా రెహమాన్ ఆరోగ్యం ఎలా ఉందని నిత్యం ఇమామ్ ద్వారా తెలుసుకున్నారు. నాడు ఏఎస్పీగా వెళ్లిపోయిన నేడు ఎస్పీగా తిరిగి భద్రాద్రి కొత్తగూడెం కి వచ్చిన కూడా తాను అదే మానవత దృక్పథంతో ఉండి ఇమామ్ యొక్క పిల్లగాడి ఆరోగ్య విషయంలో అంతే శ్రద్ధతో ఉండి, పోలీస్ శాఖ వారి నుండి వచ్చే భద్రత సహాయాన్ని కూడా అందించి పిల్లవాడి వైద్య ఖర్చులకు ఉపయోగపడేలాగా చేశారు. ఇమామ్ వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ఎస్పీకి కృతజ్ఞత భావులై ఉంటామని వారి సహాయాన్ని వారి పిల్లలకు చేసిన మార్గ నిర్దేశకాలకు వెలకట్టలేనిదిగా భావించి వారికి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

**- డి.రవీంద్రశర్మ జిల్లా ప్రధానన్యాయమూర్తి**

**మహబూబాబాద్, విశాలభారతి:** ఈనెల 28వ తారీఖున జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ పిలుపునిచ్చారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని ఉన్నత పోలీసు అధికారులతో జరిగిన 28 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ మీటింగ్లో జడ్జి మాట్లాడుతూ జిల్లా కోర్టులో పరిధిలో అన్ని కోర్టులలో కొన్ని వేల కేసులు పెండింగులో ఉన్నాయని అన్నారు. ఈ కేసులన్నింటినీ రెగ్యులర్ కోర్టుల్లో పరిష్కారం చేయాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని చెప్పారు. అందుకని కేసులను రాజీ చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని అదేవిధంగా లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన అన్ని కేసులను రాజీ చేస్తారని అన్నారు, ఈవిదంగా రాజీ చేసుకోవడమంటే ఇరుపక్షాలు గెలిచినట్లే లెక్క అని, అప్పుడు ఇరుపక్షాలకు కక్షలు కార్పన్యాలు తగ్గి ఇరువురు స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని, అదేవిధంగా ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమను తగ్గించుకున్న వారు అవుతారని ఈ సందర్భంగా జడ్జిగారు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, సెక్రటరీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలు

- సి.సి కెమెరాల పర్యవేక్షణలో గణేష్ శోభయాత్ర
- ఇటీవల కురిసిన వర్షా లకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు
- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**మహబూబాబాద్, విశాలభారతి:** గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ కోరారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు, స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు.ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పరిహారం చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాలభారతి:** వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం నాడు పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. వరద బాధితులకు ప్రకృతి వైపరీత్యాల ఆర్థిక సహకార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న భారీ వర్షాల వలన నష్టం జరిగిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మణుగూరులో బాధితులకు చెక్కులు పంపిణీ చేసామని అన్నారు. 2000 కుటుంబాలకు, 16 వేల 500 చొప్పున బాధితుల ఖాతాల్లో జమ చేశామని అశ్వాపురం 205, బూర్గంపాడు ఎనిమిది మందికి, పినపాక రెండు కుటుంబాలకు, మణుగూరు 1817 కుటుంబాలకు ఖాతాల్లో జమ చేస్తున్నాం అని తెలిపారు. అశ్వాపురం, మణుగూరు వరదల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు వేంటనే ఐదు లక్షల చొప్పున తక్షణ సహకారం అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇలాగా తక్షణ సహాయం అందించలేదని కూలిపోయిన నివాసాల బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి కట్టిస్తాం అని వారు తెలియజేసారు. ఈ వరదలు ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించడం ఒకవైపు అయితే మరోవైపు గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం ఉంది అని కట్టు వాగులపై చెక్ డ్యాములు నిర్మించడం వల్ల ఈవరదలకు కారుకులయ్యారు అని మండిపడ్డారు. మరోవైపు సింగరేణి అధికారుల నిర్లక్ష్యం పట్టణం చెక్ డాం నిర్మాణం కోతకు గురై సింగరేణి ఓబీ నీరు తో సుందరయ్య నగర్ వరద పోటుకి గురైంది అని కట్టు వాగులో సింగరేణి మట్టి తలపిస్తుంది అని కేవలం సింగరేణి నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన చోటుచేసుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాఘవరెడ్డి గ,ఎంపీడీవో, శ్రీనివాస్ ,ఎంపీఓ వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ కమిషనర్ ఉమామహేశ్వరరావు మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, పిరినాకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఏసీబీకి పట్టుబడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి

- నందిపేట్ మండలంలో ఏసీబీ రైడ్


**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. నందిపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సెక్రటరీగా చేస్తున్న నవీన్ కంఠం గ్రామానికి చెందిన సుభాష్ అనే వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. నందిపేట్ మండలం కంఠం గ్రామానికి చెందిన సుభాష్ అనే వ్యక్తి తన ఇంటి వివరాల ఆన్ లైన్ కోసం సెక్రెటరీ నవీన్ సుభాష్‌ను లంచం కోసం పది వేలు డిమాండ్ చేయగా,ఎనిమిది వేలకు ఒప్పందం జరిగింది. దీనితో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సుభాష్ సెక్రెటరీ నవీన్ కు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల దాడితో ఒక్కసారిగా కలకలం రేగింది. తాజాగా నందిపేట్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన అవినీతి అధికారుల్లో గుబులు రేపుతోంది. డిఎస్పి శేఖర్ గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడితే 10 64 నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. విచారణ జరిపిస్తామని తెలిపారు. వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. రికార్డులను సీజ్ చేసి తదుపరి విచారణ నిమిత్తం రిమాండ్ కు పంపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,వేణు,నగేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏఈ నిర్లక్ష్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలి

- ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డిమాండ్

**మణుగూరు, విశాలభారతి:** పినపాక నియోజకవర్గం కరకగూడెం ఇరిగేషన్ ఏ.ఈ ఇంచార్జ్ సక్రు అవినీతి విధుల నిర్లక్ష్యం పై ఉన్నత స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి డిమాండ్ చేశారు. గురువారం నాడు కరకగూడెం మండలంలో కబ్జాలకు గురైన చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇరిగేషన్ ఏఈ సక్రు కరకగూడెం పోస్టింగ్ ఉంటే అక్కడ స్థానికంగా ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ తీసుకుంటూ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఘాటుగా విమర్శించారు. దీనికి నిదర్శనం కరకగూడెం మండలంలో కలవల నాగారం గ్రామంలో చెరువు కబ్జాకు గురై నూతనంగా బిల్డింగు నిర్వహిస్తున్న సొంత లంబాడి సామాజిక వర్గం అని చూసి చూడనట్టుగా లక్షలాది రూపాయలు దండు కొని ఇప్పటివరకు ఆ చెరువు వైపు చూసింది లేదన్నారు. చట్ట ప్రకారంగా చర్యలు లేవు. లంబాడి సామాజిక వర్గం వారికైతే ఒక న్యాయం చేస్తారా, మిగతా వారికైతే ఒక చట్టం జీవోలు ఉంటాయా అని ప్రశ్నించారు.



# గణనాథుడికి విశేష పూజలు

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ఉదయ్ నగర్ కాలనీ అల్టిమేట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం సాయంత్రం కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దానం చేశారు. అదేవిధంగా సాయి నగర్ యూత్ ఆధ్వర్యంలో గుజ్జరి పెద్దయ్య, అంజమ్మ జ్ఞాపకంగా గుజ్జరి ప్రవీణ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, బావండ్ల వెంకటేష్, కృష్ణ, నాగిళ్ళ శేఖర్, నాగిళ్ళ సాయి, నాగిళ్ళ శ్రీకాంత్, నాగిళ్ళ శివ, గుజ్జరి శివరాజ్, గుజ్జరి నాగరాజు, మాడుగుల కన్న య్య, మాడుగుల చెర్రీ, నాగిళ్ళ యశ్వంత్, సూర్య, బాలరాజు,తదితరులున్నారు.

**సంకటోనిపల్లిలో:**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి గ్రామంలో సంకటోని పల్లి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వార్డు కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దావ ధనుంజయ, శ్రీపాల్, అనంత రాములు, యాదగిరి, తాళ్ల రవీందర్, కమటం రవీందర్ తదితరులున్నారు.

**మైసిగండిలో:**
కడ్తాల్ మండల కేంద్రం లోని మైసిగండి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాధునికి మదన్ లాల్ శారద దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, లక్ష్మణ్, అమ్రు నాయక్, దశరథ్, శివ, యాదగిరి, గోపి, ప్రవీణ్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- **అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ**




**కూకట్ పల్లి,విశాలభారతి:** రానున్న మీలాద్ ఉల్ నబి, గణేష్ నిమర్జనం వేడుకలు పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు, వివిధ మత పెద్దలు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో బాలానగర్ సీఐ నవీన్ కుమార్ పీస్ కమిటీ సమావేశం గురువారం స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు ముఖ్య అధితులుగా హాజరుయారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో మీలాద్ ఉల్ నబి పర్వదినం, వినాయక నిమజ్జనం శాంతిభద్రతల నేపథ్యంలో శాంతి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ప్రజలకు ఆటంకాలు సృష్టించకుండా, సామరస్యంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఇతరుల మనోభావాలను గౌరవిస్తూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అందుకు అన్ని వర్గాల వారు పోలీసులకు సహకరించాలన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసినా వారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిమ్మర్జనం రోజునా తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గణేష్ నిమర్జనం వేడుకలలో డీజే సౌండ్ నిషేధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలానగర్ సీఐ పి. నవీన్ కుమార్, డిఐ బి. నాగి రెడ్డి, ఎస్ఐలు హాజీ మియా, మాకబూల్ పాషా, రాంనారాయణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

- **సిపిఎం జోన్ నాయకులు చల్లా శోభన్**



సీతారాం ఏచూరి (ఫైల్ ఫోటో)

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సిపిఐ (ఎం)అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ యేచూరి అకాల మరణం దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం శేరిలింగంపల్లి జోన్ కమిటీ నాయకులు చల్లా శోభన్ అన్నారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే విద్యార్థి నాయకుడిగా అనంతరం సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా,పార్టీ అఖిల భారత కార్యదర్శిగా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు.అలాగే రాజ్యసభ సభ్యుడిగా కూడా పనిచేశారు.ఏ బాధ్యతల్లో ఉన్న ప్రజల కోసం, కమ్యూనిస్టు ఉద్యమం కోసం అలుపెరుగని శ్రామికుడిలా నిత్యం ఉద్యమాలు చేసేవారన్నారు.భారతదేశ వామ పక్ష ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన వ్యక్తి అన్నారు.. ఆయన అకాల మరణం తీవ్ర విషాదం కు గురి చేసింది అన్నారు.వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ మేరకు ఆయనకు జోహార్లు అర్పిస్తూ జోన్ కమిటీ నాయకులు వి.మాణిక్యం,కొంగరి కృష్ణ,కె.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పాక్వాడ్ కార్యక్రమం

- **గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు**
- **చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం**

**ధర్పల్లి విశాల భారతి** గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా రక్త హీనత లేకుండా సుఖ ప్రసవం కావాలంటే గర్భిణీ స్త్రీలకు పోషకరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం పోషక ఆహారం ఎలా తీసుకోవాలని గురువారం ధర్పల్లి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఐసీడీఎస్ అధ్వర్యంలో పోషక పక్వాడ నిర్వహించగా కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా శిశు సంక్షేమ అధికారి ఎస్.కే.రసూల్ బి రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ అధికారి ఎస్.కే.రసూల్ బి మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషక ఆహారం రక్తహీనత లేకుండా చూసుకోవడానికి కావలసిన చిరుధాన్యాలు ,కొర్రలు,రాగులు, బాదం,కాజు, రాగిజావా ఏవిధంగా ఉపయోగించుకోవాలో గర్భిణీలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. రక్తహీనత లేకుండా సుఖ ప్రసవం ఎలా జరగాలని గర్భిణీలకు వైద్యులు సుశాంత్ రెడ్డి తగు సూచనలు అందించారు. అనంతరం తాహాసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీ లకు సామూహిక శ్రీమంతం, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పిల్లలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఎంతో అలరించారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దర్ మాలతి,ఎంపీడీవో బాలకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుశాంత్ రెడ్డి, సిడిపిఓ స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్వైజర్లు బుజ్జి , సరిత, హెడ్ మాస్టర్ నాగ జ్యోతి,హెల్త్ సూపర్వైజర్ భులక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఏ.ఎన్.యం లు , ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ పోరాటయోధుల ఆశయాలను కొనసాగిద్దాం

- **సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి**

**నూతనకల్, విశాలభారతి:** చిల్పకుంట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుల వారోత్సవాల సభకు ముఖ్య అతిధి గా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అమరవీరుల స్మారక స్తూపం వద్ద నివాళులు అర్పించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘంటించి సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దాదాపు నాలుగు వేల మంది అమరులు అయ్యారని పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంచారాని వందల గ్రామాలు దొరలు భూస్వాముల దోపిడీ నుండి విముక్తి అయ్యాయి అని కేవలం కమ్యూనిస్ట్ ల నాయకత్వం లోనే ఇది జరిగిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఈ చిల్పకుంట్ల గ్రామం ఒక దళ కామాండర్ ను అందించి పదుల సంఖ్యలో దళ సభ్యలను ఇచ్చి కేంద్ర బిందువు ఐయ్యిందని అన్నారు .అమర వీరుల కుటుంబ సభ్యులను షాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మతతత్వ బిజెపి పార్టీ చరిత్ర తెలియక వక్రీకరిస్తుంది అని అన్నారు. తెలంగాణా సాయుధ పోరాటం లో ఒక్క బిజెపి పార్టీనాయకుడెన్నా ఉన్నారా అని ప్రశ్నించారు. ఈ కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ,జిల్లా కమిటీసభ్యులు కందాల శంకర్ రెడ్డి ,పులుసు సత్యం ,మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్, తోట్ల లింగయ్య, కూసు సైదులు, శాఖ కార్యదర్శి గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బాణాల వెంకట్ రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రుల పూజ,అన్నదానం

- **కాంగ్రెస్ నాయకురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్.**

**కూకట్ పల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని పలుకాలనీ లోని వినాయక మండపాలను దర్శించ్చుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకోని అన్నదాన కార్యక్రమంలో ఈ పాల్గొన్నారు.సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథుని దీవెనలు కరుణాకటాక్షం అందరిపై ఉండాలని, దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ గౌడ్, నియోజకవర్గం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జీతేందర్, నియోజకవర్గం కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ సంధ్య, బొట్టు శ్రీను, నాగరాజు, నవీన్, షాలిని, రణధీర్ రెడ్డి, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

- **ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తహసీల్దారు కు వినతి పత్రం అందజేత**

**కరకగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక(జేఏసీ) అధ్యక్షులు గొగ్గలి రవి ఆధ్వర్యంలో కరకగూడెం మండలం పూర్తిగా 5వ షెడ్యూల్ అయినప్పటికి ఏళ్ళు గడుస్తున్న ఆదివాసీ నిరుద్యోగ యువతీ యువకులు పై చదువులు చదువుకొని ఉద్యోగాలు సాధించుటకు వేరే పట్టణాలకు వెళ్లి కోచింగ్ సెంటర్ లో డబ్బులు పెట్టి చదివే ఆర్థిక స్తోమత లేక ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇంటి దగ్గరే ఉండిపోయి ఏం చేయాలో దిక్కుతో పరిస్థితుల్లో వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉన్నందున చదువుకోడానికి సరైన సౌకర్యం లేక, ఆర్థిక ఇబ్బందిలతో సతమవుతాం అవుతున్న ఆదివాసి యువత యువకుల జీవితాల్లో వెలుగు నింపేందుకు గ్రంథాలయ ఏర్పాటు చేయాలని ఆదివాసి ఐక్యవేదిక తరపున డిమాండ్ చేస్తున్నాం. అలాగే కరకగూడెం మండలంలో పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఆదివాసి సంఘ నాయకులు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు సరైన సభా వేదిక లేక ఇబ్బంది పడుతున్న ఆదివాసి సమాజానికి కొమరం భీమ్ పేరుతో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ భూమి గిరిజనేతరుల చేతిలో అన్యాక్రాంతం అవుతున్నందున. ఏజెన్సీని నమ్ముకున్న జీవిస్తున్న ఆదివాసులకు గ్రంథాలయం మరియు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలనీ కరకగూడెం మండల తహశీల్దార్ నాగ ప్రసాద్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. విషయాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక తహసీల్దార్ తక్షణమే స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ, స్థలం కేటాయించని యెడల ఏజెన్సీ బంద్ నిర్వహించి ధర్నాకు పాల్పడతామని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ చందా రామకృష్ణ, గొగ్గలి కృష్ణ , వేణు, సూతారి నాగేశ్వరావు, సంపత్, నాగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


**ఆర్మూర్, విశాల భారతి** మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రొడ్డ సాయి నాథ్ ను బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, ప్రశాంసపత్రాన్ని అందజేశారు. నవీపేట్ మండలం నాగేూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రోడ్డ సాయినాథ్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- **హర్షం వ్యక్తం చేసిన బీసీ నేత ధనుంజయ నాయుడు**



**పాలకీడు, విశాలభారతి:** బీసీ కుల గణన పట్ల ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. గురువారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి యువజన విభాగం నాయకుడు యల్ల బోయిన సింహాద్రి,చిలకరాజు శ్రీను,తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ మూడు నెలల్లో బీసీ కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, సమగ్ర కుల గణన లెక్కలను నోటిపై చేసి దానిని ప్రాతిపదకగా తీసుకొని అధికారికంగా ప్రకటించాలని, దానికి అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని, లేదంటే రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలోని అనేక బీసీ సంఘాలు 2019వ సంవత్సరం నుంచి కోర్టులో అనేక రకాలుగా పిల్ వేసినప్పటికి, గత ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో కేసు ఆగిపోయిందని 2019లో నాటి కెసిఆర్ ప్రభుత్వంకౌంటరు దాఖలు చేయకుండా నాలుగున్నర సంవత్సరాలు సాంకేతిక కారణాలతో కేసును తొక్కి పట్టిందని,దీనికి తోడు ఇదే పిటిషన్ లో బిఆర్ఎస్ కు చెందిన కొంతమంది ముఖ్యులతో ఇంప్లేడు చేయించి కేసులు కదలకుండా చేశారని అన్నారు. అయినప్పటికీ చివరకుధర్మమే జయించిందని హైకోర్టు ఇటీవల వచ్చిన తీర్పు వల్ల బీసీలకు నైతిక బలం చేకూరిందని ఆయన సంతోషం వెలిబుచ్చారు.



## సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తుంది

- **సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదు**
- **మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు**

**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు.ఈ సందర్భంగా గురువారం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని సాయుధ పోరాటంలో అసువులు బాసినటువంటి అమరవీరులకు స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17 గురించి బిజెపికి మాట్లాడే అర్హత , తెలంగాణలో బిజెపి సెప్టెంబర్ 17న సభా ఏర్పాటూ చేసి సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూ కుటుంబం అనేక త్యాగాలు చేసిందని అలాంటి వారిని పక్కన పెట్టాలని బిజెపి కుట్ర చేస్తుందన్నారు. సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగినట్టుగా బిజెపి కుట్ర చేస్తుందని ఆవేదన చేశారు. భవిష్యత్తు తరాల కోసం సెప్టెంబర్ 17న వల్లాల గ్రామంలో స్మారక స్థూపా నిర్మాణానికి శంకుస్థాపన చేయనునున్నట్లు , తెలిపారు.1947లో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని కానీ తెలంగాణకు స్వాతంత్ర్య రాలేదన్నారు. సాయిధ పోరాటంలో బిజెపి పాత్ర లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షలు అన్నేబోయిన సుధాకర్, నాయకులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, గూని వెంకటయ్య,దండ అశోక్ రెడ్డి,కట్టగూరి సురేందర్ రెడ్డి,మాదగోని రామలింగయ్య, భూపతి అంజయ్య,పెరమాండ్ల నరేష్, నోముల జనార్దన్,వేముల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం

- **యూత్ అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి**



**చిట్యాల, విశాలభారతి:** పాడి కౌశిక్ రెడ్డి దుటిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని సైబరాబాద్ సీపీ కార్యాలయం ముందు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నటు వంటి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు ఇతర ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతున్న సందర్భంగా ఎలాంటి హెచ్చరికలు లేకుండా అరెస్టు చేయడం అన్యాయమని బిఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల యూత్ అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో హక్కుల కోసం మాట్లాడుతున్న ప్రతి ఒక్కరిని కక్ష సాధింపు చర్యతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు పాల్పడడం దేనికి సంకేతమో అర్థం కావడం లేదని, ప్రశ్నించే హక్కును హరించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని, విమర్శించారు శాసన సభ్యులకే రక్షణ లేకపోతే సామాన్య మానవుల పరిస్థితి ఏంటని, వారికి ఎక్కడ న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ,నాయకులను, ఇబ్బందులకు గురి చేస్తున్నటు వంటి కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు, పోరాడాల్సిన అవసరం ఉందని విలేకరి సమావేశంలో అన్నారు.




## ముగిసిన స్కూల్ ఎర్త్ క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం

**ఆమనగల్లు, విశాలభారతి :** కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి గ్రామం లోని ది ఎర్త్ సెంటర్ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ సంయుక్తంగా నిర్వహించిన స్కూల్ ఎర్త్ క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం రెండవ బ్యాచ్ ఓరియన్టేషన్ కార్యక్రమం నేటితో ముగిసింది. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాలకు చెందిన 66 మంది ఉపాధ్యాయులు మరియు మహబూబ్నగర్ డిఎస్ఓ బి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ అధ్యక్షురాలు లీల లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ ఒరియంటేషన్ కార్యక్రమాల్లో భాగంగా ముఖ్య అతిథిలుగా హాజరైన ప్రొఫెసర్ హరిసర్వోత్తమన్, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జియోలోజికల్ సర్వే అఫ్ ఇండియా,ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ఉపేందర్ రెడ్డి,సిజీఆర్ ఫౌండర్ లక్ష్మా రెడ్డి,సిజిఆర్ పర్యావరణ సంస్థ అధ్యక్షురాలు లీల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జీవవైవిధ్యాన్ని మనం ఏ విధంగా నాశనం చేస్తున్నామో వివరించారు. ఇప్పటి నుండైన మనంజీవవైవిధ్యాన్ని ఎలా కాపాడుకోవాలో, దాని ప్రాముఖ్యత మానవాళి భాధ్యత అని అన్నారు. నేటి విద్యార్థులకు పర్యావరణ, జీవన విలువలు, నైపుణ్యాలు నేర్పి భవిష్యత్తు పరిరక్షకులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని, కావున ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాల ఒక ఎర్త్ సెంటర్ గా రూపాంతరం చెందాలని, ప్రతి విద్యార్థిలో పర్యావరణ స్పృహ కలిగించాలని అందుకోసం ఉపాధ్యాయులు తోడ్పడాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కూడా దేశ రక్షణ గా భావించాలని పేర్కొన్నారు. పాల్గొన్నవారికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిజీఆర్ సంస్థ సభ్యులు డాక్టర్ సాయిభాస్కర్ రెడ్డి, పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి,సి జీ ఆర్ ఆఫీసర్లు అన్నమయ్య, అనుదీప్, నగేష్, రజనికాంత్, లక్ష్మీ ప్రసన్న, హరిత దేవి, రవి కొత్తపల్లి పాల్గొన్నారు.

# ఈనెల 16 న ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, విశాలభారతి :** ఈనెల 16న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషాలు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఆమనగల్లు మండల పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని వారు కోరారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు గుర్తింపు కార్డులైన ఆధార్, రేషన్ జిరాక్స్ లను వెంట తీసుకురావాలని అధ్యక్షులు లక్ష్మారెడ్డి పిఆర్ఓ పాషలు తెలిపారు.అదేవిధంగా ఈనెల 14న డిస్ట్రిక్ట్ 320A లో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కోటేశ్వరరావు ( పి ఎం జె ఎఫ్) ఆచార్య దేవోభవ అనే నినాదంతో కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 14న ఉదయం 9:30 గంటల నుండి పిబిఆర్ కన్వెన్షన్ హాల్ బండ్లగూడ రోడ్ నాగోల్ లో ఉంటుందని అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పిఆర్ఓ పాషా తెలిపారు. ఆమనగల్లు క్లబ్ నుండి పి మురళీధర్ రెడ్డి, ఎండి అబ్దుల్ రహీం, జి. సుదర్శన్ రెడ్డి, ఏం విష్ణుమూర్తి, ఎస్. కిరణ్మయి, ఏ అరుణ లను ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాకు ఎంపిక చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఫస్ట్ డిస్టిక్ వైస్ గవర్నర్ డాక్టర్ జి. మహేందర్ కుమార్ రెడ్డి, సెకండ్ వైస్ గవర్నర్ లయన్ సురేష్ జగనాని, క్యాబినెట్ సెక్రటరీ. లయన్ సిహెచ్ వి. సత్యనారాయణ రావు, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ జిల్లా కోశాధికారి చెన్నా రెడ్డి, ప్రెసిడెంట్ ఆఫీసర్ లయన్ గుర్రం పాండయ్య, ఈవెంట్ చైర్ పర్సన్ లయన్ శరత్ చంద్రబాబు, ఈవెంట్ కో చైర్ పర్సన్ లయన్ కల్వ రామ్ రెడ్డి, లయన్ ఎం వి వి ఎస్ రంగయ్యలు, హాజరుతున్నారని క్లబ్ అధ్యక్షులు మరియు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్ డిస్ట్రిక్ట్ 320A లోని క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాషా కోరారు



# 'నేలరాలిన ఎర్రమందారం'

- 'ఏచూరి మరణం సీపీఎం పార్టీకి తీరనిలోటు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. సీపీఎం జిల్లా నాయకులు డి.కిషన్ అధ్యక్షతన తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏచూరిది చెరగని ముద్ర అని అన్నారు. విద్యార్థి దశలోనే సీపీఎం విధానాలకు ఆకర్షితులైన ఏచూరి... అంచెలంచెలుగా జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారని అన్నారు. మతతత్వం, నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తన గళం విన్పించిన నాయకుడు ఏచూరి అని కొనియాడారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కాంగ్రెస్, ఇతర పక్షాలతో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన ఘనత ఏచూరికే దక్కిందన్నారు. ఏచూరి మరణం సీపీఎం పార్టీకి, పేదల ప్రజలకు, కార్మిక కర్షకులకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. జగదీశ్, జిల్లా కమిటి సభ్యులు జగన్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లాకార్యదర్శులు బి.శంకర్, ప్రకాశ్‌కారత్, మండల కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, శ్రీరామమూర్తి, భాస్కర్, కొండిగారి శంకర్, ఆశీర్వాదం, జిల్లా ఆఫీసు కార్యదర్శి విజయ్, ప్రేమాజి, ఐ.కృష్ణ, మాల్యాద్రి, ఎన్.యాదగిరి, పి.మధు, ఎం.యాదయ్య, పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు,విశాలభారతి** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



# మేయరకు ఫోటో ఫ్రేమ్‌ను అందజేసిన విజన్ ఆంధ్ర రిపోర్టర్

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రికలో మేడ్చల్ నియోజకవర్గం విజన్ ఆంధ్ర ప్రతినిధి మరాటి మల్లేష్ రాసిన కథనాన్ని ఫోటో ఫ్రేమ్ రూపంలో గురువారం బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, చీరాల నర్సింహ్మా,భూక్య సుమన్ నాయక్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంబియించిన మేయర్ అజయ్ యాదవ్

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (UPHC) ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . ఈ ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమీషనర్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి గారు ,బింగి జంగయ్య యాదవ్ , భూక్యా సుమన్ నాయక్ ,కుంభం కిరణ్ రెడ్డి ,మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మురికి నీళ్లే తండావాసులకు త్రాగు నీళ్లు

- రైస్ మిల్ నుండి వస్తున్న వేస్ట్ వాటర్
- డ్రైనేజీ ద్వారా బోరులోకి వెళ్తున్న మురికి వాటర్
- పట్టించుకుని అధికారులు
- న్యాయం చేయాలంటూ ప్రజల డిమాండ్

**అనంతగిరి, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా శివారులో గల రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైస్ మిల్లుల నుంచి వ్యర్థ రసాయనాలను రోడ్ల మీదకు వదులుతున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.వ్యర్థ రసాయనాలతో తాగునీరు కలుషితమై అనారోగ్యం పాలవుతోన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైస్ మిల్లుల నిర్వాహకులు మిల్లు నుంచి వెలువడే వ్యర్థ రసాయనాలను స్థానిక డ్రైనేజీ లోకి వదులుతున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. మిల్లుల నుండి వస్తున్న బూడిదతో ఇండ్లల్లోకి



వచ్చేసి బురద వచ్చి రోగాల బారిన పడుతున్నామన్నారు. రైస్ మిల్లు నిర్వాహకులు ఇష్టానుసారంగా రోడ్లపైకి వ్యర్థాలను విడుదల చేస్తుండటంతో అవి పెద్దఎత్తున పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. కాగా యాజమాన్యానికి ఈవిషయమై పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.వ్యర్థాలు బయటకు రాకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినా పెడచెవిన పెడుతున్నారని,తీవ్ర దుర్గంధంతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలి

**చింతపల్లి, విశాల భారతి** ప్రతి ఒక్కరూ దైవ చింతన అలమార్చుకోవాలని చింతపల్లి మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ మండల సహాయ కార్యదర్శి దండేటికర్ ప్రసాద్ అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో రామాలయం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ మాధురి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండాలని ఆ గణనాథుని కోరామన్నారు. ఈ కార్యక్రమంలోవారి కుటుంబ సభ్యులు దండేటికార్ నర్సింగ్ దండేటిర్ మోహన్ లలిత భాయ్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రుల సందర్భంగా అన్నదానం పుణ్యకార్యం

- కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**కోదాడ, విశాలభారతి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అన్నదానం సందర్భంగా కమిటీ సభ్యులు 31 కిలోల స్వామి వారి లడ్డును వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో గుడుగుంట్ల రఘునాథ్, సాయి వాసునారాయణలు 35,023 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డు వేలంలో గెలుపొందిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, గట్ల కోటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాన్వసింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, ఉపాధ్యక్షులు ఆగిర్ మధు, సెక్రటరీ కొత్త రాజారావు తదితరులు పాల్గొన్నారు

# పిచ్చమ్మ సేవలు మరువలేనివి

- బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**కోదాడ, విశాలభారతి:** చిలుకూరు మండలం పాత కొండాపురంలో తేజ టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ జానకి రామయ్య తల్లి పెద్దకర్మ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ శ్రీరామ్ పిచ్చమ్మ చిన్ననాటి నుండి కష్టపడి విద్య ద్వారానే అభివృద్ధి సాధిస్తామని లక్ష్యంతో తమ కుమారులను కష్టపడి చదివించి ఉన్నత స్థానాలకు చేర్చి వారి ద్వారా నలుగురికి విద్యను పంచాలని లక్ష్యంతో పిచ్చమ్మ కుమారుడు జానకి రాములు ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడంలో కీలక



పాత్ర పోషించారని తల్లి నుండి కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని విద్యను నలుగురికి పంచాలని గొప్ప విషయమని వారు అన్నారు. శ్రీరామ్ పిచ్చమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. విద్య ద్వారానే అన్ని సాధించవచ్చని వారన్నారు.

# మానవత్వం చాటుకున్న ముజీబ్

**హైదరాబాద్,విశాలభారతి:** జిల్లా కార్యాలయములో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) కాలేజీ పుస్తకాలు కొనలేని పరిస్థితులలో ఉన్న మీర్జా మొహసిన్ బేగ్ కుమార్తె అయినా కుమారి షాహిస్తా బేగ్ కు కాలేజీ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రి మొత్తము అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ తన స్వర్గీయ తల్లితండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా ఎందరో పేద విద్యార్థులకు స్కూలు, కాలేజీ ఫీజు చెల్లిస్తున్నామని అంతేకాకుండా కావలసిన స్కూల్ యూనిఫారంలు, పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందచేస్తున్నామని తెలిపారు. సమాజములో పేద ప్రజలకు



సహాయపడడము తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నదని, వారి దీవెనలు తన ఎదుగుదలకు తోడుపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి ఎస్ విక్రమ్, కుమార్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, కోశాధికారి జె బాలరాజ్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్ , పూర్వ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో యజ్ఞహోమం, అన్నదాన ప్రసాద వితరణ

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలోని బ్రదర్స్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం యజ్ఞాహోమలు పూర్ణహృతి నిర్వహించి సాయంత్రం అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాల నుండి ఇలాగే యజ్ఞం, అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సనుగుల ప్రణయ్,వినయ్, దువ్వ రాజు, సృజన్, హనుమాన్లు, చింటూ, అజయ్, దాసరి శ్రీపద్, నందు, నితిన్,కృష్ణ, శ్రీరామ్, శశిధర్, కన్నా,మణిదీప్, మణికంఠ, దీక్షిత్, వరుణ్, హేమంత్ ,నీరజ్, మధు, వరుణ్ ఆదిత్య, హర్ష, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పోషణమాసం కార్యక్రమంలో తాహసిల్దార్ మంజుల

**సైదాపూర్, విశాల భారతి** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం ప్రాజెక్టు సిడిపిఓ సుగుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాసిల్దార్ దూలం మంజుల హాజరై మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ గర్భిణీ తన ప్రసవ సమయం వరకు 12 నుండి 14 కేజీలు పెరగాలని ప్రభుత్వ దవాఖానా లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని కోరారు. ఒక గర్భవతి కచ్చితంగా నాలుగు హెల్త్ చెకప్స్ చేయించుకోవాలని, ప్రతినెల గర్భిణీలు బరువులు అంగన్వాడీ సెంటర్లో చూసుకోవాలని అన్నారు.నెలకు ఒక కేజీ నుండి రెండు కేజీల వరకు బరువు పెరగాలని, రక్త పరీక్షలు కిషోర్ బాలికలకు నిర్వహించి ఐరన్ లోపం ఉన్న పిల్లలకు ఐఎఫ్ఏ టాబ్లెట్స్,సమతుల ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, ఆరునెలల నిండిన పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, సూపర్వైజర్లు రాజశ్రీ,స్వరూప అంగన్వాడీ టీచర్స్ గర్భవతులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ గ్రూపింగ్‌తో రుణమాఫీ వస్తోంది

**వనపర్తి, విశాల భారతి::** వ్యవసాయ రుణ మాఫీ కానీ అర్హులైన రైతులు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి తమ ఫ్యామిలీ గ్రూపింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. కొంత మంది అర్హులైన వ్యవసాయ రైతులకు వివిధ కారణాల వల్ల రుణ మాఫీ కాలేదని ఎలాంటి రైతులు తప్పని సరిగా తన ఫ్యామిలీ గ్రూపింగ్ ఆన్లైన్ ద్వారా చేయించుకోవాలని అప్పుడే రుణమాఫీ వస్తుందన్నారు. మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించి ఆన్లైన్ నమోదు చే




సుకోవాలని కోరారు. వచ్చే నాలుగు అయిదు రోజుల్లో ఆన్లైన్ చేయించుకోవాలని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# రూ.2 లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం శతవిధాల కృషి చేస్తుంది

- వ్యవసాయ శాఖ అధికారిని శ్రవణ కుమారి

**చింతపల్లి, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు శత విధాలుగా కృషి చేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణ కుమారి పేర్కొన్నారు. గురువారం చింతపల్లి మండలం పరిధిలోని తక్కలపల్లి గ్రామ రైతు కేంద్రంలో ఆ క్లస్టర్ కింద, రుణమాఫీ కానీ, అయినటువంటి, రైతుల వద్ద నుండి ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్, సెల్ఫీ ఫోటోతో, కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇటీవల తక్కలపల్లి క్లస్టర్లలో రైతులతో సమావేశమై రుణమాఫీ పై రైతుల వద్ద నుండి క్షణంగా వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు , అరుణ, మధు, శ్రీలత, మౌనిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కలపల్లి మాజీ సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సింహారెడ్డి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ పై మున్సిపల్ అధికారులకు దిశా నిర్దేశం

**వనపర్తి, విశాల భారతి::** ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో ఎల్.ఆర్.ఎస్ పై మున్సిపల్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అక్రమ లేఅవుట్లు, ప్లాట్ లు వనపర్తి జిల్లాలో ఎన్ని ఉన్నాయి.. ఎక్కడెక్కడ ఉన్నాయి.. ఎల్ ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న యజమానులు ఎక్కడెక్కడ ఉన్నారు అనేది గుర్తించి నిబంధన ప్రకారం ఉన్న వాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అందుకు అనుసరించాల్సిన మెళుకువలు, నిబంధనలను సిబ్బందికి అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇల్లు స్థలాలు ఇప్పించండి

- కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం

**సైదాపూర్, విశాల భారతి** కరీంనగర్ జిల్లా సైదాపూర్ తాహసిల్దార్ దూలం మంజులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాలను త్వరగా అమలుపరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ఆదుకోవాలని గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి, సైదాపూర్ మండల అధ్యక్షులు వస్తాదుల సదానందం ,శిరం శెట్టి శ్రీనివాస్,గడ్డం స్వామి,జల్ల శ్రీనివాస్,చంద్రయ్య,శ్రీనివాస్,దేవునూరి అంకుస్,తాటిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# మా నాన్న సూపర్ హీరో' నా కెరీర్ లో మోస్ట్ సాటిస్ఫైయింగ్ ఫిల్మ్



## టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సుధీర్ బాబు

నవ దళపతి సుధీర్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో' తో అలరించబోతున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో CAM ఎంటర్‌టైన్‌మెంట్, V సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవల ఫస్ట్-లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈరోజు నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. తన తండ్రితో సుధీర్ బాబుకు ఉన్న డీప్ ఎమోషనల్ బాండ్ ని టీజర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. సుధీర్ బాబు సాయాజీ షిండే, సాయి చంద్ ఇద్దరినీ నాన్న అని పిలుస్తుంటాడు. సాయాజీ షిండే పాత్ర అతని పట్ల అయిష్టత చూపిస్తుండగా, సాయి చంద్ పాత్ర సుధీర్ బాబుతో మంచి అనుబంధం వుంటుంది. తన కొడుక్కి క్యాన్సర్ ఉందనే నెపంతో తన తండ్రి ఒకరి దగ్గర డబ్బు తీసుకున్నాడని తెలిసి సుధీర్ బాబు పాజిటివ్ గా రెస్పాండ్ అవ్వడంతో టీజర్ ఆకట్టుకునేలా ముగిసింది. ఈ చిత్రానికి అనిల్ కుమార్ పి ఎడిటర్, ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్ రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. అభిలాష్ రెడ్డి కంకర, MVS భరద్వాజ్, శ్రవణ్ మాదాల రైటర్స్ గా పని చేస్తున్నారు. టీజర్ ద్వారా అనౌన్స్ చేసినట్లు, మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11 న విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుధీర్ బాబు సన్ అఫ్ పోసాని నాగేశ్వరరావు. మాకు గొప్ప జీవితాన్ని ఇవ్వడానికి నాన్న అహర్నిశలు కష్టపడేవారు. నాకు ఈ లైఫ్ ఇచ్చిన నాన్నకి ఈ సందర్భంగా థాంక్స్ చెప్పకుంటున్నాను. నాన్న గురించి ఎంత చెప్పినా సరిపోదు. టీజర్ చూస్తే ఈ సినిమా థీం అందరికీ అర్థమైవుంటుంది. ఇది మార్వెల్ సూపర్ హీరో సినిమా కాదు. కానీ ఆ సినిమాల్లో హీరోలకి వుండే సూపర్ పవర్ ఈ సినిమాలో వుంది. ఆ పవర్ పేరు ప్రేమ. ఇద్దరు సూపర్ హీరోల మధ్య జరిగే లవ్ స్టోరీ ఇది. కథ విన్నప్పుడు ఎంత ఇష్టపడ్డానో , చేసినప్పుడు అంతే ఇష్టంగా చేశాను. మీరు చూసినపుడు కూడా అంతే ఇష్టంగా ఈ సినిమా చూస్తారనే నమ్మకం వుంది. మనందరికీ కనెక్ట్ అయ్యే ఎమోషన్ 'నాన్న'. నాకు హార్ట్ ఫుల్ గా నచ్చిన సినిమా ఇది. నా కెరీర్ మోస్ట్ సాటిస్ఫైయింగ్ ఫిలిం ఇది. మీ ఫ్యామిలీ అందరితో వెళ్తే చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ అభిలాష్ తో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తన ట్యాలెంట్ ని అక్టోబర్ 11న ఆడియన్స్ విట్నెస్ చేస్తారు. నిర్మాతలు వంశీ, సునీల్ నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. మేమంతా కలసి సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేసేవాళ్ళం. వారి బ్యానర్ లో నేను హీరోగా చేయడం డ్రీం ఫర్ మీ. ఇందులో కొత్త సాయాజీ షిండే ని చూస్తారు. ఇప్పటివరకూ ఇలాంటి పాత్ర చేయలేదు. సాయి చంద్ గారు టెర్రిఫిక్ గా చేశారు. చాలా మంచి రోల్ అది. ఆర్ణ చాలా హార్డ్ వర్క్ చేసింది. తనకి మంచి పేరు వస్తుంది. శశాంక్ చాలా యీజ్ తో నటించారు. జై క్రిష్ మ్యూజిక్ అద్భుతంగా వుంటుంది. డీవోపీ సమీర్ గురించి ఎక్కువ చెప్పాల్సిన అవసరం లేదు. బ్యూటీఫుల్ విజువల్స్ ఇచ్చారు. టీం అందరికీ థాంక్ యూ. సోషల్ మీడియాలో టీజర్ ని లాంచ్ చేసిన నానికి థాంక్ యూ. టీజర్ తనకి చాలా నచ్చింది. ఇందులో నేను చేసిన పాత్ర ఎగ్జాట్ గా మా నాన్నగారే. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. అక్టోబర్ 11న ఫ్యామిలీతో కలసి థియేటర్స్ కి వెళ్ళండి. చాలా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.



# మట్కా హైదరాబాద్‌లో ఫైనల్ షెడ్యూల్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'మట్కా' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో జరుగుతోంది. కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తవుతుంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్ లో నిర్మిస్తున్నారు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో వరుణ్ తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. ఇటీవలే విడుదలైన వరుణ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు సాఫీగా సాగుతున్నాయి. మేకర్స్ అనౌన్స్ చేసినట్లుగా చాలా ఎక్సయిటింగ్ అప్‌డేట్‌లతో రాబోతున్నాయి.



# 'సుందరకాండ' నుంచి 'బహుశ బాహుశ' సాంగ్ రిలీజ్

హీరో నారా రోహిత్ ల్యాండ్‌మార్క్ 20వ మూవీ 'సుందరకాండ'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. డెబ్యు టెంట్ వెంకటేష్ నిమ్మలపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్ పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇటివలే రిలీజైన టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ బహుశ బహుశ సాంగ్ రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ ని మేకర్స్ కిక్ స్టార్ట్ చేశారు. ఈ సాంగ్ నారా రోహిత్ ఫస్ట్ లవ్, తన చిన్ననాటి క్రష్ అయిన శ్రీదేవి విజయ్‌కుమార్ ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. ఫస్ట్ లవ్ ప్రత్యేక అనుభూతిని లవ్లీగా రిఫ్లెక్ట్ చేస్తోంది. ఫ్లూట్ , మౌత్ ఆర్గాన్ ఎలిమెంట్స్ కూడిన కంపోజిషన్‌కు స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ తన వోకల్స్ తో జీవం పోశారు, తన వాయిస్ తో మెస్మరైజ్ చేశారు. శ్రీ హర్ష ఈమాని లిరిక్స్ శ్రీదేవి పట్ల రోహిత్‌కి ఉన్న డీప్ ఫీలింగ్ ని ప్రజెంట్ చేశాయి. ఓవరాల్‌గా, బహుశ బహుశ సాంగ్ మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ ట్రాక్ గా నిలిచింది.

# 'జనక అయితే గనక' లిరికల్ సాంగ్ రిలీజ్



'ఓసారైనా చూడవే ఉండిపోవే ఉండిపోవే.. వింటావా నా మాటనే ఉండిపోవే ఉండిపోవే..' అంటూ దూరమైన భార్యపై తన ప్రేమను వ్యక్తం చేస్తున్న భర్త మనసులోని బాధ, ప్రేమ ఏంటో తెలుసుకోవాలంటే 'జనక అయితే గనక..' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమాను దసరా సందర్భంగా అక్టోబర్ 12న విడుదల చేస్తున్నారు. బలగం వంటి ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించిన దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి మరోసారి అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా 'జనక అయితే గనక' విడుదలవుతుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్‌స్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నువ్వే నాకు లోకం...' అనే లిరికల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రంలోని ఈ పాటను కృష్ణకాంత్ రాయగా.. కార్తీక్ పాడారు.

# భలే ఉన్నాడే' ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ సినిమా ఇది : బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి



యంగ్ హీరో రాజ్ తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. 'భలే ఉన్నాడే' తో టీమ్ అంతా ఏడాదిన్నరగా జర్నీ అవుతున్నారు. ఈ సినిమాతో అందరికీ ఒక ఎమోషనల్ కనెక్షన్ ఉంది. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అనే ఎక్సైట్ మెంట్ తో అందరూ వర్క్ చేశారు. ఈ సినిమాతో ఒక కొత్త టీం స్క్రీన్ మీదకు రావడం చాలా హ్యాపీగా ఉంది. డైరెక్టర్ గా శివ సాయి, హీరోయిన్ గా మనీషా, ప్రొడ్యూసర్ గా కిరణ్, ఇలా కొత్త టీం పరిచయం అవుతున్నారు. డెఫినెట్ గా ఈ సినిమా డిసప్పాయింట్ చేయదు. ఎప్పుడో వచ్చిన ఒక థాట్ ని సాయికి చెప్తే దాన్ని చాలా అద్భుతంగా మలిచి ఈ సినిమాని చేశాడు. ఇలాంటి పాయింట్ ని ఫ్యామిలీ అంతా చూసే విధంగా మలిచాడు. నేను సలహాలు ఇవ్వడం వరకే గాని నిజానికి కష్టపడిందంతా టీమే. నిర్మాతలు చాలా ఇష్టంతో ఈ సినిమా చేశారు. చాలా మంచి టీం ఇది. వీళ్ళ కష్టానికి తగిన ఫలితం మంచి హిట్ ద్వారా వస్తుందని బలంగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో కథ మాటలు సాంగ్స్ డైలాగ్స్ ఎమోషన్స్ అన్ని పక్కాగా కుదిరాయి. మంచి మెసేజ్ కూడా ఉంటుంది. ప్రజెంట్ జనరేషన్ లో ఈ ప్రాబ్లం ఉంది. దీన్ని ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూసే విధంగా డైరెక్టర్ సాయి చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశాడు. ఆడియోస్ అందరికీ థాంక్స్ చెప్తున్నాను. ఇలాంటి సినిమాని ఎంకరేజ్ చేయండ. మీరు ఎంకరేజ్ చేస్తేనే ఒక కొత్త టీం కి ఉత్సాహంగా ఉంటుంది. నేను ఈ రోజుల్లో సినిమాతో ఎలా అయితే వచ్చానో ఈ టీం కూడా అలా ముందుకు రావాలని కోరుకుంటున్నాను. ఈ ఈవెంట్ కు వచ్చిన అందరికీ పేరుపేరునా థాంక్స్. ఈ సినిమా చూడండి. ప్రీమియర్స్ కూడా ఉంటాయి. 13వ తేదీన సినిమా రిలీజ్ అవుతుంది. ఫ్యామిలీస్ తో వెళ్లి చూడండి. రాజ్ తరుణ్ సినిమాని చాలా కష్టపడి చేశాడు. ఈ టీమ్ అందరినీ ఎంకరేజ్ చేయండి. అందరికీ థాంక్యు సో మచ్' అన్నారు.



# దేవర కోసం తంగం అందాల షో

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన 'దేవర' సినిమాలో అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే. రికార్డ్ స్థాయి బడ్జెట్ తో నందమూరి ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరిని మెప్పించే విధంగా దర్శకుడు దేవర సినిమాను రూపొందించినట్లు చెబుతున్నారు. ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న దేవర సినిమా ప్రమోషన్ లో జాన్వీ కపూర్ యాక్టివ్ గా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్ కి దేవర మొదటి కమర్షియల్ బ్రేక్ ను ఇవ్వబోతున్నట్లుగా ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు దేవర లో తంగం పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతుంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటల్లో ఎన్టీఆర్ తో సమానంగా డాన్స్ చేస్తూ, అందాల ఆరబోత చేసిన జాన్వీ కపూర్ చూపు తిప్పకోనివ్వలేదు. తాజాగా మరోసారి దేవర కోసం అంటూ తన అందాల ఫోటోలను షేర్ చేసింది. దేవర పాటల కోసం, సీన్స్ కోసం జాన్వీ కపూర్ అందమైన ఔట్ ఫిట్ తో కనిపించింది. అందుకు సంబంధించిన ఫోటోలను ఇలా షేర్ చేసిన జాన్వీ కపూర్ నెట్టింట వైరల్ అయింది. సాధారణంగానే జాన్వీ కపూర్ ఫోటో షూట్స్ వైరల్ అవుతాయి. ఈసారి దేవర సినిమాలోని స్టిల్స్ ను ఆమె షేర్ చేయడం ద్వారా చూపు తిప్పనివ్వడం లేదు. సాధారణంగా ఎన్టీఆర్ పక్కన ఏ హీరోయిన్ ఉన్నా తక్కువే అనిపిస్తూ ఉంటుంది. ఆయన ఇమేజ్ ముందు పెద్ద హీరోయిన్స్ కూడా చిన్న పోతారు. అలాంటిది జాన్వీ కపూర్ మాత్రం తన అందంతో దృష్టి తనవైపుకు తిప్పకుంటుంది. ఈ స్థాయిలో అందం కేవలం జాన్వీ కపూర్ కే సాధ్యం అయిందంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నారు. ఆకట్టుకునే అందం తో జాన్వీ కపూర్ దేవర లో కనిపించనున్నట్లుగా ఈ ఫోటోలు షేర్ చేసింది. ఎన్టీఆర్ గత చిత్రం ఆర్ఆర్ఆర్ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా దేవర సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. నేడు జాన్వీ కపూర్ తో కలిసి ముంబైలో జాతీయ మీడియా సమక్షంలో దేవర ట్రైలర్ ను ఎన్టీఆర్ రిలీజ్ చేయబోతున్నాడు. గతంలో సీనియర్ ఎన్టీఆర్, శ్రీదేవిల జంట కు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. ఇప్పుడు ఆయన మనవడు ఎన్టీఆర్, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ కాంబో లో సినిమా వస్తున్న నేపథ్యంలో అందరూ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జాన్వీ కపూర్ టాలీవుడ్ ఎంట్రీ కోసం ఎదురు చూస్తున్న వారికి కచ్చితంగా విందు భోజనం మాదిరిగా గేమ్ ఛేంజర్ ఉంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.f

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.